పిల్లలకు
ఈకాలంలో కూడా శిశువుల
మలమ నివారించుటకు మరియు
దిన రాసిక కాఠిన్యత బరము గల
గిందుటకు
జె. డబ్ల్యు. డిసోజా
డ్రైవ్ టానిక్
ఫ్లిస్కా కుమార్

ఆంధ్రపత్రిక

విజయ సిందూరము
రజస్సు
స్త్రీలహిస్టీరియా, కుసుమ
వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైదరాబాదు-పలూరు

The Andhra Patrika, Madras } Regd. No M 1118 Vol 35 No 162 MONDAY 13th SEPTEMBER 1948 వెల ఒక అణా { Founder K. Nageswara Rao

కాయిదే ఆజాంజిన్నా ఆకస్మిక మరణం

శనివారం రాత్రి 10.30 గంటలకు కరాచీలో గుండె ఆగి పాకిస్థాన్ సంస్థాపకుని కాలధర్మం

కరాచీ, సెప్టెంబర్ 12: పాకిస్థాన్ గవర్నర్ జనరల్ కాయిదేఆజాం మహమ్మదాలీ జిన్నా, సెప్టెంబరు 11 వ తేదీ శనివారం రాత్రి 10 గంటల 25 నిముషములకు కరాచిలో మరణించినారని నేడు పాకిస్థాన్ ప్రభుత్వ కార్యాలయము ప్రకటించినది.

శనివారం రాత్రి 8-30 గంటలకు ప్రభుత్వ కార్యాలయంనుండి వెలువడిన ప్రకటన సోదరి ఫతేమా జిన్నాతో కలసి, కాయిదేఆజాం జిన్నా క్వెట్టానుంచి సాయంత్రము (శనివారం) కరాచివచ్చినట్లు తెలిపినది.

జిన్నా మరణవార్తను తెలుపు హ ప్రభుత్వ కార్యాలయ ప్రకటనలో యీ విధముగా వున్నది

"సెప్టెంబర్ 11 వ తేదీ శనివారంరాత్రి 10 గంటల 25 నిమిషములకు. కాయిదే ఆజాం మహమ్మదాలీ జిన్నా హృద్రోగం వల్ల ఆకస్మికముగా మరణించెనని తెలుపుటకు పాకిస్థాన్ ప్రభుత్వం దాళావిచారపడుతున్నది.

"జిన్నా మృతకళేబరము ఊరేగింపు 12 వ తేదీ ఆదివారం సాయంకాలము 3 గంటలకు గవర్నర్ జనరల్ భవనము నుండిబయలుదేరును. కరాచిలో ఎగ్జిబిషన్ మైదానములో, నమాజ్‌జనాజా (సమాధి చేయుటకు పూర్వము జరిగే ప్రార్థనలు) జరుగును. ఈ ప్రార్థనల మౌలాషాహబిర్ అహమ్మద్ ఉస్మాని నడపును,

ఎగ్జిబిషన్ మైదానమునకు సమీపమున నిర్మింపదలచిన జామ్మా మసీద్ ఆవరణలో కాయిదే ఆజాంకు సమాధి చేయబడును

శవము ఊరేగింపు సమయములోనూ, అంత్యప్రార్థనల సమయములోనూ, ఆత్మ నిగ్రహముతో క్రమశిక్షణతో మెలగుటే, పాకిస్థాన్ ముస్లింజాతి జనకునికి, ప్రజలు అర్పించగల ఉత్తమ నమోవాకములు"

సంపూర్ణమైన సైనిక మర్యాదలతో జిన్నా భౌతికదేహం సమాధిచేయబడును.



జిన్నా మృతకళేబరం సమాధి స్థలికి, శకటవాహనంలో కొనిపోబడును

జిన్నాకు ఒకకుమార్తె. సోదరి(ఫతేమా జిన్నా) ఉన్నారు

పాకిస్థాన్ మంత్రుల సంతాపం

కరాచి, సెప్టెంబరు 12: తమ ప్రియ నాయకుడు, పాకిస్థాన్ గవర్నర్ జనరల్ అయిన కాయిదే ఆజాం జిన్నా అకస్మిక

(4-వ పేజీ చూడుడు)

తమవివాదను అంతర్జాతీయన్యాయ స్థానమునకు నివేదించవలసినదిగా సమితిప్రధానకార్యదర్శికినైజాంవిజ్ఞప్తి

పారిస్, సెప్టెంబరు 11: ఇండియా, హైదరాబాదులకు సంభవించిన తగాయిదాను అంతర్జాతీయ న్యాయ స్థానమునకు నివేదించ గోరుతూ, నిజాం ప్రభుత్వము సెప్టెంబరు 8 తేదీన ఐక్యరాజ్య సమితికి అందచేసిన ఫిర్యాదులేఖను, సమితి ప్రధాన కార్యదర్శి ట్రీగ్వీలీ భద్రతామండలికి దాఖలు చేసెనని ఐక్యరాజ్యసమితి నేటి రాత్రి ప్రకటించినది.

నిజాం ఫిర్యాదును సమితి సభ్యులకందరికీ తెలియపరచుటకు నిబంధనలు విప్పకుంటాయో లేదో కార్యదర్శి నిర్ణయించలేక పోయినందున, అట్టి నిర్ణయంచేసే బాధ్యతను అతడు భద్రతామండలికే వదలుచున్నాడని కూడ ప్రకటింపబడినది.

ట్రీగ్వీలీకి నిజాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జహీర్ అహ్మద్ వ్రాసిన ఫిర్యాదు లేఖ ఈ విధముగా నున్నది "అంతర్జాతీయ న్యాయమునకు హైదరాబాదు కట్టుబడి ఉండగలదని చూపుటకూ, నా ప్రభుత్వమునకూ, ఇండియా ప్రభుత్వమునకూ మధ్య తలెత్తించిన వివాదములకు అంతర్జాతీయ న్యాయమను సరించి శాంతియుత పరిష్కారమును సాధించుటకూ, నా ప్రభుత్వము ఈ ఫిర్యాదును దాఖలు చేయుచున్నది." అని ఆ లేఖ తెలుపుచున్నది.

బర్మా ప్రధానజిల్లాలలో మార్షల్‌లా ప్రకటన

రంగూను, సెప్టెంబరు 11: బర్మాలోని 5 ప్రధాన జిల్లాలలో నేడు మార్షల్‌లా (సైనిక శాసనం) ప్రకటింపబడినది. రంగూనుకు 40 మైళ్లు ఉత్తరంగా ఉన్న (1) పెగూ, రంగూన్, మాండలేలమధ్య ఉన్న (2) తౌగూ, ఇటీవల కమ్యూనిస్టుల నుండి తిరిగి వశపరచుకున్న (3) ప్రోమ్, (4) థాయెత్‌మ్యో, (5) మిన్బూ—ఈ 5 జిల్లాలలోనూ బర్మా అధ్యక్షుడు సైనిక శాసనం ప్రకటించెను.

థాయెత్‌మ్యోను గతనెల 15 వ తారీకున బ్రిటిష్ కుటుంబములన్నీ ఖాళీ చేసినవి. సైనికశాసనం ప్రకటించుటచేత దేశపరిస్థితులు తీవ్రమైన మార్పు చేర్చినట్లు సూచనకాణిస్తే, మందు జాగ్రత్తల కొరకే ఈ చర్య ఉద్దేశింపబడినట్లూ తెలియుచున్నది.

బర్లిన్ సమస్య

ఆంగ్లో-అమెరికన్ సంప్రదింపులు

వాషింగ్టన్, సెప్టెంబరు 11: జర్మనీ ఆక్రమణ రాజ్యాల మిలిటరీగవర్నర్ల సంప్రదింపులు విఫలం కావటంవల్ల బెర్లిన్ విషయమై ప్రతిష్టంభన ఏర్పడినది. ఈ విషయమై బ్రిటిష్ మంత్రివర్గం నిన్న సమావేశమై చర్చించినది. వాషింగ్టన్‌లో బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్ ఈ వేళ అమెరికన్ విదేశాంగ మంత్రి జార్జి మార్షల్‌తోనూ ఇతర విదేశాంగ శాఖోద్యోగులతోనూ సంప్రదింపులుజరిపి బ్రిటిషు మంత్రివర్గనిర్ణయాలను తెలియజేశాడు. వీరిసంప్రదింపులతో బెర్లిన్‌లో పశ్చిమరాజ్యాలవైఖరిలో ప్రధానమార్పులు రాగలవని తెలుస్తున్నది.

సెనేటర్ వాండెన్‌బెర్గ్ తరువాత రెండుగంటలసేపు మార్షల్‌తో చర్చించినాడు. ప్రస్తుత సమస్యలో ట్రూమన్ విధానాన్ని సమర్థిస్తూ వాండెన్‌బెర్గ్ గతరాత్రి ఒక ప్రకటన చేసిఉన్నాడు.

తిరిగి స్టాలిన్‌తో సమావేశం?

సోవియట్ ప్రధాని స్టాలిన్‌కు దక్షిణంగా తనవైఖరిని తెలియజేస్తూ ఒక నివేదికను పంపటానికి వీరు సంప్రదిస్తున్నారని తెలుస్తున్నది. ప్రస్తుతం మాస్కోలో సంప్రదింపులు సాగిస్తున్న పశ్చిమరాజ్యాల ప్రతినిధులు ముగ్గురూ, స్టాలిన్‌తో సమావేశం జరప ప్రయత్నించమని వారి ప్రభుత్వాలు ఆజ్ఞాపించినవని తెలుస్తున్నది. ఆక్రమణరాజ్యాల మిలిటరీ గవర్నర్ల సమావేశం స్టాలిన్ సూచన మీదనే జరిగినదికనుక సమావేశ వైఫల్యానికి సోవియట్ ప్రతినిధి సోకొలొవిస్కీ కారకుడైనాడనీ, సోవియట్ ప్రభుత్వ హోదాలకు అతని ప్రవర్తన విరుద్ధంగా ఉన్నదనీ వారు స్టాలిన్‌కు ఫిర్యాదుచేస్తారని తెలుస్తున్నది. బెర్లిన్‌పై ముట్టడిని స్టాలిన్ ఎత్తివేయించకపోతే సంప్రదింపులు నిలిపివేస్తామని పశ్చిమరాజ్య ప్రతినిధులు స్టాలిన్‌కు తెలియజేయు వచ్చును.

నైజాంవ్యవహారంలో శరవేగ పరిణామములు సంభవం

భారతప్రభుత్వకోర్కె తిరస్కారఫలితం: ఢిల్లీ అభిజ్ఞవర్గాల భావన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: సికింద్రాబాద్‌లో యూనియను సేనల పునఃప్రవేశమునకు, హైదరాబాద్ ప్రభుత్వం నిరాకరణ తెలుపుటచే తీవ్రపరిణామములు శరవేగమున సంభవించుట తధ్యమని నేడు న్యూఢిల్లీలోని అభిజ్ఞ వర్గముల వారు అనుచున్నారు.

పరిస్థితి చాలా ప్రమాద భరితముగా నున్నదని యిక్కడ అనుకొనుచున్నారు. పరిస్థితి యావత్తు హైదరాబాద్ కరాచి నగరములు యిరుగుగా తిరుగుచుండుటచే యీ ప్రమాదము మరింత హెచ్చుగానున్నదని, అభిజ్ఞుల అభిప్రాయం అన్యాల ప్రమేయం లేకుండిన యెడల, గృహవిషయకమైన హైదరాబాద్ సమస్య పరిష్కార సాధనము కాకుండా ఉండేది కాదని, పొరుగు అధినివేశము, దుష్టబుద్ధితో, హైదరాబాద్ వ్యవహారమున అనవసరమైనఆసక్తి శ్రద్ధచూపుటచే, పరిస్థితి క్లిష్టమైనదని అభిజ్ఞవర్గములవారు వ్యాఖ్యానించుచున్నారు.

యావద్భారత దేశమునకు వచ్చే మూడు నాలుగువారములు చాలా గడ్డు వారములు కావచ్చు.

అత్యంత తీవ్ర పరిణామములు సంభవించు అవకాశ ముండుటచేత ఆర్థిక దుస్థితితో పాటు దేశము నెదుర్కొంటున్న అనేక సమస్యలు, యీ పరిణామములు ముందు, మరగున పడిపోవచ్చు. 'ఈ దేశములో మనమిప్పుడు అతి దారుణమైన సంఘటనలను ఎదుర్కోవలసి రావచ్చునని, కడచిన మంగళవారం వాడు భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సంభవించ నున్న ప్రమాద సంఘటనలను సూచనగా తెలియజేసెను.

హైదరాబాద్ వ్యవహారంలో పాకిస్థాన్ అసాధారణమైన శ్రద్ధ తీసుకొనుట "కేవలం బుకాయింపు" అయినా అయి ఉండవలె, లేదా భారతప్రభుత్వమునకు తీవ్రమైన సవాలైనా అయిఉండవలెనని అభిజ్ఞ వర్గములవారు అభిప్రాయ పడుచున్నారు. యావత్తు దేశము ప్రమాద పరిస్థితి నెదుర్కొనవలసి రావచ్చుననే అంచనాతోనే భారత ప్రభుత్వం, చర్య కుపక్రమించినట్లు తెలియుచున్నది.

ఇటువంటి తీవ్ర పరిస్థితులు త్వరలోనే సంభవించుచున్నవి గనుక, ఆర్థిక, రాజకీయ కార్మిక రంగములలో వివాదములను ప్రస్తుతమునకు కట్టిపెట్టి, ప్రమాద పరిస్థితిలో ఐక్యతతో మెలగవలెనని, అన్నిటికన్న ముఖ్యముగా మత సామరస్యము అవసరమని, అంతరంగికముగా యేవిధమైన కల్లోలములు-పమ్మెలు అల్లరులు - మొసంగునని యీ సమయములో ప్రభుత్వశక్తిని దుర్బలము చేయునని అభిజ్ఞ వర్గములవారు ఉద్ఘాటించుచున్నారు.

భారత ప్రభుత్వమునకు నైజామునకు, యిటీవల బహుశః కడపటి సారిగా, జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు లేపు ప్రకటితం కావచ్చునని తెలియుచున్నది.

పాకిస్థాన్‌లో 40 రోజుల విచారం

అధికారప్రకటన

కరాచీ, సెప్టెంబరు 12:— కాయిదే ఆజాం జిన్నా మరణం పట్ల పాకిస్థాన్ 40 రోజులపాటు విచార దినాలగా పాటిస్తుందని నేటి అధికార ప్రకటన తెలియజేస్తున్నది. తిరిగి ఉత్తర్వు చేసే వరకూ పాకిస్థాన్ పతాకను సగం ఓరగిల దించివుంచవలసిందని కూడా ఆదేశింపబడినది.

భారత ప్రభుత్వాదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 భారత ప్రభుత్వం నేడు అసాధారణ గెజెటులో ఈ క్రింది ప్రకటన చేసినది

"కాయిదే ఆజాం జిన్నాగారు గతరాత్రి మరణించారనే వర్తమానాన్ని భారత ప్రభుత్వం విని తీవ్ర విచారమును పొందినది. జిన్నాగారి జ్ఞాపకార్థం గౌరవసూచకముగా ప్రభుత్వ భవనాలపైనా, రక్షణ కార్యాలయాలపైనా భారత పతాకను ఓరగిలదించవలసినదని ఇందుమూలముగా ఆదేశించడమవుతున్నది"

హైదరాబాదుకు దక్షిణదిశగా నైజాం సేనల కదలిక

హైదరాబాద్, సెప్టెంబరు 11 హైదరాబాద్ సంస్థాన సైన్యములు సమీకరింపబడుచున్నవని తెలియుచున్నది. ఇండియా సైన్యములు సంస్థానంలో ప్రవేశించుటను యిది ప్రతిఘటించగలదని ఒక అధికారవర్గ ప్రతినిధి తెలియజేసెను. సంస్థాన సైన్యములోని కొన్ని దళములు సరిహద్దులకు కదలింపబడినవి. కొన్ని దళములు నగర రక్షణార్థం హైదరాబాద్‌లో ఉంచబడినవి. సంస్థానంలో రక్షణ చర్యలు కట్టుదిట్టం చేయబడినవి. హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో పోలీసు దళములను రెట్టింపు చేయుటయే కాక, నగర సంతల గస్తీ తిరుగుటకు కొన్ని సైనిక దళములు ఏర్పాటు చేయబడినవి. సంస్థానమంతటా కీలక స్థానాలలో సైనిక దళములు ఏర్పాటు చేయబడినవి. ప్రస్తుత వివిధ పరిస్థితులలో నగరములలో ఉద్భవించు ఎటువంటి అశాంతి సంఘటనలనైనా అణచివేయుటకు గాను యీ రక్షణ చర్యలు కైకొనబడినవని అధికారవర్గ ప్రతినిధి చెప్పెను. హైదరాబాద్ నగరం ప్రస్తుతం ప్రశాంతంగా నున్నది. నగర మునుండి ప్రజలెవరూ బయటి ప్రాంతాలకు పోవుటలేదు.

ఈశికిదక్షిణదిశగా, సాయుధశకటములు పంటరాగా సైనికులు బారీలలో బయలుదేరి వెళ్లిరి. రక్షణ నిబంధనల ననుసరించి సంస్థాన యుద్ధసన్నాహమును గురించి ఎవరికి ఏమీ తెలియదు. కొంతకాలంగా తమ సేనలు సర్వసిద్ధంగా ఉంచబడినవని సైనిక వర్గములు తెలిపిరి. (స్వ. వి.)

భారతదేశ రక్షణ సమస్య:

('ఆంధ్ర పత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: భారతదేశ రక్షణ విషయాలలో సలహా ఇవ్వడానికి వచ్చిన బ్రిటిష్ నిపుణుడు ప్రొఫెసర్ పి. ఎం. ఎస్. బ్లాకెట్ నేడు లండనుకు ప్రయాణమై వెళ్లాడు. వెంగుపూరు శాస్త్రకళాశాల కార్యకలాపాలను పరిశీలించుటకై వచ్చిన సర్ జేమ్స్. లాక్స్‌హైడర్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్తకూడా భారత ప్రభుత్వానికి భవిష్యద్రక్షణ విధానంపై సలహా ఇస్తాడని తెలుస్తున్నది

మాజీ సైనికుల సమీకరణ ఆర్డినెన్సు

ఢిల్లీ, సెప్టెంబరు 12 నేడు ఇండియా గవర్నరు జనరలు యీ క్రింది రీతిగా ఒక ఆర్డినెన్సును జారీచేసెను.

ఇదివరలో ప్రభుత్వసేనలయందు పనిచేసినవారు తిరిగి పటాలములయందు చేరి పనిచేయవలసినదిగా అవసరమైనతోడనే ప్రభుత్వమువారు ఉత్తరువు జారీచేయుటకు ఈ ఆర్డినెన్సు ప్రకారం అధికార మొసంగడమైనది. ప్రస్తుతం సివిలు డిపార్టుమెంట్లలో ప్రభుత్వోద్యోగులుగా ఉన్నవారికిన్నీ 55 సం॥ వయస్సుకు మించిన వారికిన్నీ యీ ఆర్డినెన్సు వర్తించదు.

ప్రస్తుతము సేనలో తాత్కాలిక పుఒడంబడికమీద పనిచేయుచున్న వారు పర్మనెంటుగా నియమింపబడుటకు కూడా యీ ఆర్డినెన్స్ అధికార మొసంగుచున్నది. ప్రభుత్వమువారి ఉత్తరువు ననుసరించితిరిగి సేనలో చేర నటువంటివానికి 6 నెలలు శిక్షగాని రూ. 1,000 మించని జరిమానాగాని ఇవి రెండూగాని విధింపబడును.

ఒక యజమానికిందనైనను పనిచేయుచున్నటువంటి మాజీ సైనికుడు తిరిగి సేనలో చేర్చబడిన యెడలను అతడు తిరిగి యీ సైనిక సేవ సమాప్తమై మరలి వచ్చిన యెడలను అతనికి ఆ యజమాని తిరిగి తన క్రింద ఉద్యోగిగా చేర్చుకోవలెను. అతనికి ఈ మధ్య కాలములో ఆ యజమానిక్రింద నవుకరీధంగము కలిగియుండని విధముగా నే అతనికి సౌకర్యమైన వేతన ప్రతిఫల మరతులమీద అతనిని తిరిగి చేర్చుకొని ఉద్యోగ మీయవలెను.

"కాశ్మీరు విభాగం జరుగనివ్వము"

కాశ్మీరుప్రజల ఆందోళన

శ్రీనగరు, సెప్టెంబరు 10: కాశ్మీరును విభాగం చేయవలయునని పంపకల్పనూచనలు కొన్ని వ్యాపించుటవల్ల కాశ్మీరులోను, జమ్మూలోను ప్రజలు అట్టి విభాగమును ఎంతమాత్రము జరుగనివ్వము అని ప్రతిఘటించుచూ ఆందోళన చేయుచున్నారు ప్రేల్వానాతిహాసీలు జాతీయ మహాసభ ప్రచారకులు చాలామంది కొలది దినములక్రింపట సమావేశమై అట్టి విభాగ ప్రయత్నములను ప్రతిఘటించదమని తీర్మానముచేసిరి ఈ బృహత్ 400 మంది ప్రతినిధులు విచ్చేసిరి.

పాకిస్థాన్ ప్రముఖుల సంతాపం

కాయిదే ఆజాం జిన్నా మరణం లాహోర్ నగరంలో కార్చిచ్చువలె వ్యాపించినది. పశ్చిమపంజాబ్ ప్రధాని ఇఫ్తికార్ హుసేన్‌ఖాన్ (మాండోత్ నవాబు) రాష్ట్రప్రజలకు ఈ కిందిసందేశం ఇచ్చినాడు:

"ప్రపంచంలోకల్లా పెద్ద ముస్లిం దేశాన్ని నిర్మించి మెరుగులుదిద్దిన కాయిదే ఆజాం మరణం విపరీతదుఃఖంలో ముంచివేసినది. ఏకైకవ్యక్తిగా ఆయన పాకిస్థాన్‌ని సాధించినాడు. ఆయన మరణం ముస్లింజాతికే పెద్దదెబ్బ. ప్రజలంతా ఆయన అడుగుజాడల్లో నడవటమే ఇక చేయవలసినపని"

ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి సింహళప్రభుత్వ పునః ప్రయత్నం

రష్యా "వీటో"కు జంకి వెనకాడేదిలేదని ప్రధాని సేనానాయకే ప్రకటన

కొలంబో, సెప్టెంబరు 11: ఐక్యరాజ్యసర్వసభ్య సమావేశం పారిస్‌లో ఈ నెలఖరున జరిగినప్పుడు, సింహళం ఐక్యరాజ్యసమితి సభ్యత్వమునకు తిరిగి దరఖాస్తు పెట్టగలదని ప్రధాని డి ఎస్. సేనానాయకే నేడు ప్రకటించెను.

గత నెల సింహళం పెట్టిన దరఖాస్తును రష్యా వీటో ప్రయోగంతో త్రోసివేసినది. కాని తాము సోవియట్ వీటోకు భయపడి వెనుకంజ వేయదలుచుకోలేదని సేనానాయకే ఉద్ఘాటించెను.

సోవియట్ వీటో పరిణామ కారణముల మీద చేసినది కాదనీ, కమ్యూనిస్టులు కానివారిపై రష్యా అవలంబించే మామూలు ప్రాతికూల్యమే దీనికి కారణమనీకూడ అన్నాడు.

బాజ్పాయిగారు పారిస్‌కు వెళ్లకపోవచ్చు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 భారత ప్రభుత్వ విదేశశాఖ కార్యదర్శి సర్ గిరిజాశంకర బాజ్పాయిగారు ఐక్యరాజ్యసమితి సభకు భారత ప్రతినిధి వర్గంతో వెళ్లరని తెలుస్తున్నది. (స్వ. వి.)

సర్దారు పటేలు బొంబాయిలో మకాం

బొంబాయి, సెప్టెంబరు 11: బొంబాయిలో సముద్రతీర ప్రాంతమైన జూహూ వద్ది ఇండియా ప్రభుత్వ ఉపప్రధాని సర్దారు పటేలు విశ్రాంతికై కొంత దిలంచి యున్నాడనియు యీ సెప్టెంబరు మూడో వారంలో బొంబాయి కిరాగలడనియు తెలియుచున్నది. ఆయన మకాముకొరకై ఒక బంగళా ప్రత్యేకింపబడుచున్నది.

గాంధి జన్మదిన వారము అక్టోబరు 2 తేదీవరకు 7 దినములు జరుపబడును. ఈ గాంధి జయంతి కార్యక్రమమును సర్దారు పటేలు బొంబాయిలో ఆరంభించును అందుకై బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు కమిటీ పటేలుగారిని కోరగలదు.

వాంకింగు, సెప్టెంబరు 11: చైనా విదేశాంగమంత్రి వాంగ్షిచీగారు ప్యారిసులో జరుగు ఒక్యరాజ్యసమితి సమావేశమునకు పోయెదరు. త్రోవలో సయాములోని బాంకాకు నగరములో దిగి అచటనుండి ఢిల్లీకి వచ్చేవారము విచ్చేసెదరు. ఇచటి నుండి పారిసుకు పోయెదరు.

నేటికీ



అదే ప్రసిద్ధమైన పొగాకు

అదే పరిశుభ్రమైన సెల

అదే నాణ్యమైన పొగాకు

ఇప్పుడు స్టాండర్డు సైజులో

CAVANDER'S
STANDARD
కావెండర్స్ స్టాండర్డ్
5 అణాలకు 10
అనులలో ఉండేచోట స్థానికపన్ను అదనంగా.
సోలు ఏజంట్లు.
జి. మాక్రోపోలో అండ్ కో, లిమిటెడ్., బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్.

ఆయుర్వేదయోగముక్తావళి

గ్రంథకర్త - పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

ఇందులో, కషాయాలూ, చూర్ణాలూ, ఘృతాలూ, తైలాలూ, లేహ్యాలూ, కజ్జలి, వంట ఔషధాలూ, ఆసవారిష్టాలూ - వీటికి సంబంధించిన ముఖ్యయోగా లన్ని కూర్చ బడ్డాయి. ప్రతీ ఔషధానికీ విద్వద్వైద్యులు వాడే ఒక్కొక్క యోగమే పొందువరచ బడ్డది. శ్రీ శాస్త్రిగారు, తమ గంధర్వ పార్మసీలో 30 సంగా అర్జించిన అనుభవము అంతా యిందులో క్రోడీకరించారు 300 పేజీలు క్యాలికో బైండు. వెల రు 4-0-0. అన్ని బుక్ షాపులలో దొరకును సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



పులిమార్కు కాగితములు

ఇంపీరియల్ తెల్ల బ్లాటింగు

- డెమ్మీ 32 పౌండ్ల 500' అంతకన్నపైగా షీట్లు

పౌ॥ 1-కి అ. 13-7½.

(కంట్రోల్డు ఫుల్లు రేటు)

బెంగాల్ పేపర్ మిల్ కం॥ లి

మేనేజింగు యేజంట్లు

బామర్ లారీ అండ్ కంపెనీ, లిమిటెడ్.

103, క్లయివు వీధి, కలకత్తా

ఏజంట్లు: మెసర్సు విల్సన్ అండ్ కంపెనీ,

5/8, జహంగీర్ వీధి, జి టి మదరాసు.

శ్రీమద్భగవద్గీత (తెలుగు)

(వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు)

చతుర్థ ముద్రణము: వెల రూ. 4-0-0

(ప్యాకింగు, పోస్టేజి రూ 0—9—0)

సంస్కృతమూలము శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్యవివరణములు గల 400 పుటల గ్రంథము గీతాధ్యయనము చేయు వారికి ఋక్కులి ఉపయుక్తమైనది. అద్దరు బైండు

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,

7, తంబుచెట్టి వీధి — జి. టి మదరాసు.

భాషారాష్ట్ర విచారణ

మళయాళ ఒరియా ప్రతినిధుల సాక్ష్యం

మదరాసు, సెప్టెంబరు 11 భాషారాష్ట్ర విచారణ సంఘంవారు నేడురయం ముందు తిరువాంకూరు లాకాలేజి మాజీ ప్రిన్సిపాలు కె. పద్మనాభపిళ్లెగారిని విచారించిరి. వీరు భాషారాష్ట్రములను వెంటనే స్థాపించాలని కోరిరి. తిరువాంకూరులో అరవప్రాంతాలు ప్రత్యేకం లేవ నియు, కేరళరాష్ట్రంలో తిరువాంకూరు అంతయు చేర్చాలిగాని ఏ భాగము మినహాయింప రాదనియు కోరిరి. మదరాసు నగరం అన్ని భాషలవారు కలిసి వృద్ధికి తెచ్చిరి కావున, అది ప్రత్యేక రాష్ట్రముగ నుండవలెను గాని, ఏ ఒక భాషారాష్ట్రానికి చేర్చరాదనియు కోరిరి. రాయలసీమప్రజలు ఆంధ్ర రాష్ట్రంలో చేరవలదన్నను వారిని చేర్చమని కోరెదరాయని కమిషను సభ్యులడుగ, ప్రజల కిష్టంలేని పని చేయరాదని పిళ్లెగారు బదులు చెప్పిరి.

తరువాత ఒరిస్సా ప్రతినిధులగు గోదావరీమిశ్ర, రాధానాథరతో ఆగ్. ఎం. పాణ్గ్రో మున్నగువార్లను విచారించిరి.

సుమ్మిడిదల సుబ్బరావు, మాబుడిపూడి వెంకటరంగయ్య, పప్పూరి రామాచార్యులు మున్నగువారినిగూడ కమిషను వారు విచారింపదలచిరి. 15 వ తేదీవరకు ప్రతిదినం విచారణ జరుగును.

ఉత్కళుల కోర్కెలు

శ్రీ గోదావరీమిశ్రగారు, ఉత్కళ యూనియను కాంగ్రెసు తరఫున, రాధానాథరతోగారు (సమాజ్ సంపాదకులు) ఉత్కళరాష్ట్ర కాంగ్రెసు తరఫున నున్నపనులు దాఖలుచేసిరి "ఒరిస్సాలో అనేక సంస్థానాలు చేరినందున ఒరిస్సా రాష్ట్రం గంజాం కోరాపుట్టి భాగాలను వదలుకోగలదని ఆంధ్రులు భావించుట సరికాదనియు, సంస్థానాలు యింకో పరిపాలనక్రిందనుండినా సంస్థాన ప్రజా బ్రిటిషు పాలనక్రిందనున్న ఉత్కళప్రజా కలిసియే రాష్ట్రంకొరకు ఆందోళన చేసియుండిరి. ప్రథమ ఉత్కళ యూనియనుసభ మయూరుభంజిరాజాగారి అధ్యక్షతనే జరిగెను. పైగా గంజాం విశాఖపట్నం భాగాలు ఒరిస్సాలో కలుపుట ఆంధ్రులకు తెలియకుండా జరిగిందికాదు. గంజాం విశాఖపట్నం ఏజంసీలు ఒరిస్సాలో చేరవలసినవే యని డా॥ పట్టాభిసీతారామయ్యగారు 1916 లో భాషారాష్ట్రాలగూర్చి వ్రాసిన కరపత్రంలో అంగీకరించియుండిరి. తరువాత మో రామచంద్రరావు, సర్ బి. ఎన్. శర్మగార్లుకూడా వారితో సేకీభవించియుండిరి. ఓడ్రులు అధికంగానున్న కొన్నిప్రాంతాలు యింకా మదరాసు రాష్ట్రంలో నుండిపోయినవి. అవి ఒరిస్సాలో చేర్చాలి ఒరిస్సాలో చేరిన ఏ భాగాముకూడా ఆంధ్రులు కోరుటకు హక్కులేదు. ఓడనలు కమిటీ విచారణచేసినపుడు పరిస్థితులు అనుకూలంగా లేనందున మదరాసులో మిగిలిపోయిన ఉత్కళప్రాంతములగూర్చి సరియైన విచారణ జరుగలేదు. అపుడు అధికాంతేతర ఓడ్రులు బలవత్తరమగు మదరాసు ప్రభుత్వంతో పోరాడవలసివచ్చి ఓడిపోయిరి." అని వారిద్దరు తెలిపిరి. వీరిని రెండుగంటలసేపు కమిషనువారు ప్రశ్నలు వేసిరి.

నేటి విచారణయందుకూడ సభ్యులు పన్నాలాలుగారు అస్వస్థతగనున్నందున పాల్గొనలేకపోయిరి. అధ్యక్షులు ధారుగారు, జగతునారాయణలాలుగార్లు, స్థానిక సభ్యులును పాల్గొనిరి.

సుమ్మిడిదల సుబ్బారావుగారు, పెరోకసారి నేడు అగ్యకలను దర్శించి ప్రసంగించిరి.

రాయలసీమ హరిజన ఎం. ఎల్. ఏల ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబరు 11. శ్రీ స్వర్గా నాగియ్య యం. యల్ ఏ డి. కదిరప్ప యం. యల్. ఏ. గార్లు యిట్లు వ్రాయుచున్నారు.

భాషారాష్ట్ర విచారణ కమిషనుకు రాయలసీమ తరఫున అందజేయబడిన విజ్ఞప్తి ఆర్థిక రక్షణలకు సంబంధించినది మాత్రమేనని అనుకొని మేము దానినిసంతకము చేసితిమి. కాని ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కార్యమును హైదరాబాదు కాశ్మీరు సమస్యలు పరిష్కార మయ్యేవరకు వాయిదావేయమని ఆ విజ్ఞప్తి కోరినట్లు మాకిప్పుడు తెలియుచున్నది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును యేమాత్రం వాయిదా వేయరాదని మా ఉద్దేశ్యము. భాషారాష్ట్ర విభజనము తక్షణమే జరుగవలెనని మేము కోరుచున్నాము. ఆంధ్రరాష్ట్రము ఏర్పడుటవల్ల ప్రజాసామాన్యానికి ముఖ్యముగా హరిజనులకు నిమ్నజాతులకు పరిపాలనలో భాగం లభ్యంకావటానికి ఎక్కువ అవకాశం కలుగును. ఈ విధముగానే మేము 11-9-48 తేదీని కమిషను ఎగుటకూడా సాక్ష్యమిచ్చియున్నాము

శాసనసభ్యుల అభిప్రాయం

చిత్తూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ. వెంకటరెడ్డి, కార్యదర్శి కె. సి. వెంకట్రాజాగారలు ఈప్రకటన చేయుచున్నారు "చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘము రేపే ఆంధ్రరాష్ట్రము సత్వరమే ఏర్పడవలెననియు, సేలం, ఉ॥ ఆర్కాటు, చెంగల్పట్టు జిల్లాలోని తెలుగు తాలూకాలను ఆంధ్రరాష్ట్రములో చేర్చవలెననియు తీర్మానము చేసి ఉండిరి. చిత్తూరుజిల్లా శాసనసభ్యులు కొందరు హైదరాబాద్ కాశ్మీర్ పరిస్థితులవల్ల రాష్ట్రము ఇప్పుడువద్దను విజ్ఞప్తి పైసంతకములుచేసినటులు తెలియుచున్నది. చిత్తూరుజిల్లా పూర్తిగా ఆంధ్ర ప్రాంతము. చిత్తూరుజిల్లా ప్రజలు ఆంధ్ర రాష్ట్రము వెంటనే ఏర్పడవలెనని జిల్లా కాంగ్రెసు తీర్మానములో తెలిపినటుల ఆ ప్రముఖతో ఉన్నారు. శాసనసభ్యుల అభిప్రాయము ప్రజాభిప్రాయ ప్రతిబింబముగాదు. అందులో ఒక శాసనసభ్యుడు గొర్రె కళ్లు గాగు తమ సంతకమును ఉపసంహరించుకొన్నారు."

వివిధ ప్రాంతాలలో కమ్యూనిస్టుల అరెస్టు

వై. విజయకుమార్ అరెస్టు

విశాఖపట్నం, సెప్టెంబరు 11 ఇటీవలజరిగిన చిట్టివలస జూట్‌మిల్లు కొట్లాటకు కారణభూతుడైన విశాఖజిల్లా కమ్యూనిస్టు నాయకుడు వై. విజయకుమార్‌ను, చిట్టివలస కొట్లాటలో ముద్దాయిఅయిన అప్పల నరసయ్యను, నిన్న సాయంకాలం అనకాపల్లి పోలీసు ఇన్‌స్పెక్టరు షేక్ మస్తాన్, పెందుర్తివద్ద అరెస్టుచేసెను. (స్వ. వి.)

6 నెలలు కఠినశిక్ష

ఏలూరు, సెప్టెంబరు 11. గత ఆగస్టు 15 న అక్రమమైన కరపత్రములను పంచినాడను నేరంకింద వాసులపల్లి అప్పలస్వామి అను కమ్యూనిస్టుకు స్థానిక సబ్ మాజిస్ట్రేటుగారు 6 నెలల కఠినశిక్ష విధించిరి.

లైసెన్సులేకుండా తుపాకీకలిగియున్నందుకు కీలానగరం వాస్తవ్యుడు కోటగిరి వెంకటసుబ్బారావుకు స్థానిక సబ్ డివిజినల్ మాజిస్ట్రేటుగారు 3 నెలల కఠినశిక్ష విధించిరి. (స్వ. వి.)

ఎరికల పూడి

తెనాలి, సెప్టెంబరు 10 ఈతాలూకా ఎరికలపూడి గ్రామ కాంగ్రెసు కార్యాలయంపై దాడిచేసి కార్యదర్శినికొట్టి, సంఘం తాలూకు రికార్డు, తీసుకొన్నారని పసుపులేటి హనుమంతరావు, పసుపులేటి శ్రీరామమూర్తి అను కమ్యూనిస్టులను తాలూకాపోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు సిబ్బందితో వెళ్లి అరెస్టుచేసి తెనాలి సబ్ జైలు లో నుంచిరి. (స్వ. వి.)

దివితాలూకా

మచిలీపట్నం, సెప్టెంబరు 9. గత వారంలో దివితాలూకాలో సుమారు 30 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేసిరి. అరెస్టు అయినవారిలో సుమ్మడి ఆంజనేయులు, కొల్లి గురుప్రసాదరావు, తాడేపల్లి హనుమంతరావు, అను ప్రముఖులు కలరు. ఇటీవల చిన్నకళ్లేపల్లిలో గుత్తికొండ కోదండరామయ్య అనుకమ్యూనిస్టును హిందూస్థాన్ కాంగ్రెస్ సేవాదళంవారు పట్టుకొనగా, ఆటంకములు కలుగజేసి కోదండరామయ్యను వదలించుటకు దౌర్జన్యముచేసినారను నేరంకింద దివితాలూకా సబ్ మాజిస్ట్రేటుగారు 9 మంది కమ్యూనిస్టులకు 3 నెలల కఠినశిక్ష విధించిరి. (స్వ వి)

రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 9- స్థానిక పోలీసు సూపర్నెంటు, సర్కిల్ ఇన్‌స్పెక్టరుగార్లు సిబ్బంది అన్నపూర్ణస్టేటుపై మొన్న దాడిచేసి, 29 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసిరి.

భీమవరం

భీమవరం, సెప్టెంబరు 9 ఆంధ్రరాష్ట్ర విద్యార్థిఫెడరేషన్ అధ్యక్షుడు మారెళ్లి నరసింహారావు అను కమ్యూనిస్టును నిన్న రాత్రి పోలీసులు అరెస్టుచేసిరి.

తెనాలిలో హత్య

ముగ్గురి అరెస్టు

తెనాలి, సెప్టెంబరు 9 లో గడయిక్కపాడు గ్రామానికి రామకృష్ణయ్యగారు హత్యచేయబడిన సందర్భంలో పోలీసులు అనుమానంమీద దాబిసేని నాగయ్య, పోపూరి సుబ్బయ్య, జాస్తి నాగేశ్వరరావు అనువారిని అరెస్టుచేసి సబ్‌జైలులో నుంచిరి యింకను దర్యాప్తు జరుగుచున్నది. (స్వ. వి.)

రామాయణ కాలక్షేపం

ఒంగోలు, సెప్టెంబరు 9: శ్రీనందూరి బ్రహ్మయ్యశర్మగారు కుమారు రెండు మాసములనుండి వాల్మీకి రామాయణ కాలక్షేపం జరిపిరి. గత ఆదివారంనాడు నిర్వాహకులు వైభవంగా పట్టాభిషేకంచేసి శర్మగారికి రు 700 లను బహూకరించి సత్కరించిరి

తెనాలి పురపాలక సంఘ సమావేశం

తెనాలి, సెప్టెంబరు 9. ఈ పురపాలక సంఘసమావేశం అధ్యక్షులు రాచి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగినప్పుడు 1947-48 సం॥ తెనాలి మునిసిపాలిటీ పరిపాలన చిత్తు రిపోర్టుపై చర్చజరిగినది. రిపోర్టును తెలుగులో అచ్చువేసి యివ్వవలసిందని కోరినను యివ్వకపోయినందున ఏమీ తెలియలేదని తాడిబోయిన శ్రీరాములుగారు చెప్పగా అనిమయం తన దృష్టికి రాలేదని కమిషనరుగారు జవాబిచ్చిరి.

ఈ పట్టణమునకు త్వరలో మురుగునీటి వసతి, విద్యుచ్ఛక్తి ప్రణాళికలను అమలు జరుపునట్లు ప్రభుత్వమును కోరవలెనని ఒక తీర్మానం చేయబడెను. తర్వాత లోగడ వాయిదావేయబడిన కొన్ని విషయములపై తిరిగి చర్చజరుపుచుండగా, అప్పుడు గంట 12 కు పైగా అయినది కాబట్టి, సమావేశమును వాయిదా వెయ్యవలసిందిగా కొందరు సభ్యులు అధ్యక్షులకు వ్రాతపూర్వకంగా తెలియజేసి సమావేశమును విడచి వెళ్లిపోయిరి. తర్వాత అధ్యక్షులుకూడా సమావేశమును వాయిదావేసి వెళ్లిపోయిరి. మిగిలిన 14 మందిసభ్యులు హాలులోనే ఉండి యీ కింది తీర్మానముచేసిరి.

తీర్మానం

"నేడు జరిగిన యీ పురపాలక సంఘ సమావేశమునకు సభ్యులు, సమస్తాలు. అందరు హాజరైనప్పటికీ, అధ్యక్షుల పక్షమునకు మెజారిటీ లేనికారణమున గంట 12½ కాకపూర్వమే సమావేశమును జరుపుటకు వీలులేదని కొన్ని నెపములు కల్పించి మమ్ము అవమానపరచి సమావేశమును ఆపుచేసి వెళ్లిపోయిరి. సమావేశమునకు హాజరైననూ మహమ్మద్ రసూల్ ఖాన్‌సాహెబ్, సాలెహాసాహెబ్ గార్లను హాజరుపట్టీలో సంతకము చెయ్యనివ్వక లేగు, సమావేశమును కొనసాగించుటకు మినిటుపుస్తకము నివ్వవలసిందని అడుగగా కమిషనరుగారు చట్టప్రకారం వీలులేదని చెప్పిరి. ఈ విషయం ప్రభుత్వమునకు తెలియజేయదగినది.

పై తీర్మానం ప్రతి కమిషనరుగారికివ్వబడెను. ఈ విషయం చెన్నరాష్ట్ర ప్రధానికి, లోకల్‌బోర్డు ఇన్‌స్పెక్టరుగారికి తంతిద్వారా తెలియజేయబడెను.

నర్సాపురం

సెప్టెంబరు 10 పశ్చిమ గోదావరిజిల్లా రాజకీయబాధితుల సలహా సంఘంవారు జిల్లాకలెక్టరు అధ్యక్షతను మొన్న యిక్కడ సమావేశమై నర్సాపురం తాలూకా లక్ష్మణేశ్వరం గ్రామం తాలూకు 72 య. 55 సెం. లను 12 గురు రాజకీయ బాధితులకు మంజూరుచేసిరి.

ముస్లిం గృహాల సోదా

ఏలూరు, సెప్టెంబరు 10 పశ్చిమ గోదావరిజిల్లా పోలీసు సూపర్నెంటు, డెప్యూటీ సూపర్నెంటు, గార్లు నిన్న ఉదయం తంగెళ్లమూడిలో మహమ్మద్ కె. ఎ. రహీం, మహమ్మద్ ఖైరుల్లా, మహమ్మద్ బుజేసాహెబ్‌ల ఇండ్లను సోదాచేసి కొన్ని కాగితములను పట్టుకొని వెళ్లిరని తెలిసింది. (స్వ. వి.)

పీలేరుగ్రామంలో ముస్లిం అరెస్టు

తిరుపతి, సెప్టెంబరు 11. జపార్‌ఖాన్ అను ముస్లిం పీలేరుగ్రామ సమీపంలో అనుమానస్పదంగా ప్రవర్తించుచు, యూనియన్ ప్రభుత్వ వ్యతిరేకచర్యలు జరుపుచున్నాడని పీలేరు పోలీసులు అతనిని అరెస్టుచేసిరి.

ప్రొద్దుటూరులో అగ్ని ప్రమాదం

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 10. మొన్న రాత్రి గాంధీరోడ్డు సమీపంలో అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 85 కొట్టములు దహనమైపోయినవి. అగ్నిమాపక దళమువారు పకాలంలో వచ్చి మంటల నార్పుటచే అధికనష్టం సంభవించలేదు.

ఆలూరుఫిర్కా అభివృద్ధి కార్యక్రమం

ఆదోని, సెప్టెంబరు 9 ఆలూరు ఫిర్కా అభివృద్ధిసంఘ సమావేశం బళ్లారిజిల్లా కలెక్టరుగారి అధ్యక్షతను గతవారంలో జరిగెను ప్రభుత్వ అభివృద్ధిప్రణాళిక ప్రకారం కొన్ని దినుడుబావులను, చేరుడుబావులుగా మార్చుట, గ్రామంలో చిన్న చిన్నరోడ్లు వేయించుట, మొదలగునవి చేయబడెనని కార్యదర్శి తెలియజేసెను. మూడుగ్రామాలలో రాత్రిపాఠశాలలు ఏర్పాటుచేయబడిన వనియూ, వారు తెలియజేసిరి.

మచిలీపట్నం సబ్‌జైలుఖైదీ పరారీ

మచిలీపట్నం, సెప్టెంబరు 9. బందరు నారాయణపురము ఎకు చెంది, లోగడ అనేక నేరములలో శిక్షితుడై, ప్రస్తుతము ఒక నేరానికిగాను అరెస్టుచేయబడి స్థానిక సబ్‌జైలులో నుంచబడిన ఉప్పరి గండికోట రామదాసు మొన్న జైలు నుండి బయటకు తెచ్చినప్పుడు వారిపోయెను. పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

నైజాంనుండి వచ్చిన విదేశీయులు

చెన్నపురి, సెప్టెంబరు 11. నేడు రెండువిమానాలలో 88 యూరోపియనులు హైదరాబాదునుండివచ్చిరి. నిన్న 5 జట్లుగావచ్చిన 108 గురితో మొత్తం 141 మంది వచ్చిరి. నేడువచ్చినవారిలో ఎక్కువమంది వ్యాపారస్తులే. కె. జేవిసు, అను హైదరాబాదు స్టేటు పోలీసు ఉద్యోగి రాజీనామానిచ్చివచ్చెను. వేరొకడు, తన వద్దనున్న 2 రివాల్వరులు 64 తోటాలు, విమానాశ్రయంవద్ద పోలీసుకి దాఖలుచేసెను. నేడువచ్చిన 88 లో 15 గురు స్త్రీలు, 8 బిడ్డలు 9 గురు పురుషులు.

ఉద్యోగ వార్తలు

చెన్నపట్నం, సెప్టెంబరు 11. శ్రీ వంగల నరసింహదీక్షితులుగారు ప్రధాన సబార్డినేటుజడ్జి (తెనాలి) బళ్లారిలో తాత్కాలిక జిల్లా సెషన్సుజడ్జిగా వీ. యస్. పంచాక్షరయ్యర్ ఐ. సి. యస్. గారి స్థానే నియమింపబడిరి.

శ్రీ వీ. వి. సుబ్బయ్యపిళ్లగారు సెలవు నుండి రాగానే మదరాసు నగరంలో ఓటర్ల జాబితాలు తయారుచేయుటకు స్పెషలు డిప్యూటీ కలెక్టరుగా నియమింపబడిరి.

శ్రీ సీ. యస్. విశ్వనాథయ్యర్ ఐ. సి. యస్. గారు సెలవునుండి రాగానే పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుగా నియమింపబడిరి.

శ్రీ వీ. రంగభాష్యంమొదల్యారుగారు మదరాసులో పోలీసు ఇన్‌స్పెక్టరు తాత్కాలికముగా నెల్లూరుజిల్లా కందుకూరు డివిజను పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమింపబడిరి.

ప. గోదావరిజిల్లా కలక్టరు పి. ఎస్ విశ్వనాథయ్యరుగారు సెప్టెంబరు 13 తేదీ నుండి 8 సెలలు సెలవొసంగబడిరి.

బి. నరశింహదీక్షితులుగారు బళ్లారిజిల్లా జడ్జిగా నియమింపబడిరి.

ఎ. రంగభాష్యంమదల్యారు మదరాసు నుండి కందుకూరు డివిజను పోలీసు డిప్టి సూపర్నెంటుగ మార్చబడిరి.

ఎస్. ఆర్. కృష్ణమూర్తిగారు, ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీరుగ జి. సుందరంగారి స్థానే నియమింపబడిరి

గవర్నరుకి సన్మానం

మదరాసు కార్పొరేషనువారు 24 వ తేదీ సాయంకాలం మదరాసు గ్రాత్త గవర్నరుగారికి సన్మానపత్ర మొసంగెదరు

సి. ఆర్. విరాళం

మదరాసులో అంజుమానె హిమాయతు అను ముస్లిము అనాథ శరణాలయమునకు గవర్నరు జనరలు రాజగోపాలాచారిగారు రూ 500 విరాళం యిచ్చిరి.

మదనపల్లిలో ప్లేగు

మదనపల్లి, సెప్టెంబరు 10 ఇక్కడ రెండువారములకింపట ప్లేగు ప్రారంభమై వ్యాప్తిచెందుచున్నది. ఇంతవరకు ఆరుగురికి తగిలినది. వారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుచున్నారు. కొన్ని ఇండ్లలో ఎలుకలు పడుటకూడ ప్రారంభమైనది. స్థానిక ఆరోగ్య శాఖవారు వ్యాధి నిర్మూలనకు తీవ్రంగా కృషి చేయుచున్నారు.

అసిస్టెంటు సర్జన్ బదిలీ

మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో అసిస్టెంటు సర్జన్‌గా పనిచేయుచున్న కాప్టెన్ దయానంద సరస్వతీగారిని ప్రభుత్వంవారు బదిలీచేసిన సందర్భంలో నిన్న సాయంకాలం పుర జనులు పంచాయితీబోర్డు ఆవరణలో సమావేశమై కాప్టెన్ దయానంద సరస్వతీగారి బదిలీని రద్దుచేసి వారిని ఇంకా కొంతకాలం యిక్కడే ఉంచవలసిందని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి. సరస్వతీగారు, గతసంవత్సరం యిక్కడ ప్లేగువచ్చినపుడు, వీర్రంగా కృషిచేసి వ్యాధిని నిర్మూలించిరి. తిరిగి యీ సంవత్సరం ప్లేగు వచ్చుటచే వీరు యిక్కడ ఉండుట శ్రేయస్కరమని ప్రజలు అభిప్రాయ పడుచున్నారు (స్వ. వి.)

ఎమ్మిగనూరు పురపాలక మందిరానికి విరాళం

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 9 స్థానిక ఉచిత పురపాలకమందిరమునకు సుమారు 3 వేల రూపాయల విలువగల భూమిని స్థానిక వర్తకులు జి. ఎం. కరప్పన్న, శంకరప్పగార్లు దానమిచ్చిరి.

కళాశాలల్లో ప్రాంతీయ భాషలో విద్యాబోధ

విశాఖపట్నం, సెప్టెంబరు 11 ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేటు వారు నిన్న సాయంకాలం సమావేశమైనప్పుడు, కళాశాలల్లో ప్రాంతీయభాషలో విద్యాబోధన జరుపుటను గురించి కేంద్రప్రభుత్వమువారు చేసిన సూచనలను, ఆంధ్రదేశంలోని కళాశాలల ప్రిన్సిపాలులందరికీ, వారి అభిప్రాయం తెలుసుకొను నిమిత్తం, పంపుటకు నిర్ణయించిరి. (స్వ వి)

కాశ్మీర్ యుద్ధం

నౌషీరా రంగంలో అపార శత్రునష్టం

60 మంది హతం: 130 మందికి గాయములు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11. నౌషీరా రంగములో, సెప్టెంబర్ 9 వ తేదీన, మన సేనలకు, బలీయమైన శత్రుసేనలకు జరిగిన సంఘర్షణలో, 60 మంది శత్రుసైనికులు హతమైరి. దాదాపు 130 మందిగాయపడిరి. హతమైనవారిలో పాకిస్థాన్ సైన్యం తాలూకు కెప్టెన్‌గూడా ఒకడున్నాడు" అని భారత ప్రభుత్వరక్షణ కార్యాలయం నేడు ప్రకటించినది.

పొరదుస్తులలో దాదాపు 50 మంది శత్రువులు, సెప్టెంబర్ 9 వ తేదీ మధ్యాహ్నం మనస్థావరములపై పొంచిఉండి కాల్పులు సాగించుటతో సంఘర్షణప్రారంభమైనది. తరువాత పాకిస్థాన్ రెగ్యులర్ సేనల సహాయంతో మన స్థారములలో కొంతభాగమును చుట్టుముట్టుటకు శత్రువు ప్రయత్నించెను. శత్రువుకు అపారనష్టము కలిగించి, ప్రయత్నమును మనసేనలు భగ్నమొనర్చినవి. అదేరంగములో, మరొక సంఘర్షణలో 10 మంది శత్రువులుని హతులైరారు. దక్షిణ రంగములో, శత్రువులపై మన గస్తీదళము పొంచిఉండి దాడిచేసి 8 మంది శత్రువులను హతమార్చి నట్లుగను గాయపరచినది ఇతరరంగములలో చెప్పతగిన విశేషమేమీలేదు

పదిరోజులలో యూరప్‌కు కాశ్మీర్ కమీషన్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: త్వరలో ప్యారిసు నగరమున జరుగనున్న ఐక్యరాజ్యసమితి సమావేశ సందర్భమున, కాశ్మీర్ తగాదాపై తమ తాత్కాలిక నివేదికను తయారుచేసి భద్రతామండలికి సమర్పించే నిమిత్తం, సెప్టెంబరు 22వ తేదీ ఆ ప్రాంతమున యూరప్‌కు బయలుదేరి వెళ్ళుటకు కాశ్మీర్ కమీషన్ నిశ్చయించుకొనినది. కాశ్మీర్ కమీషన్ యీ రోజు యీదినుగ ప్రకటన వెలువర్చినది.

"ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్ యీ రోజు సమావేశమై అనేక అంతరంగిక పరిపాలనావ్యవహారమును గురించి, మూర్పు, పడమటి కాశ్మీర్ ప్రాంతములకు వెళ్ళదలచిన తమ ప్రతినిధివర్గముల ప్రయాణ కార్యక్రమము గురించి చర్చించినది సెప్టెంబర్ 22 వ తేదీ ఆ ప్రాంతమున యూరప్‌కు బయ్ళి అక్కడ, కాశ్మీర్ తగాదా విషయమై తమ తాత్కాలిక నివేదికను తయారుచేయవలెనని నేటి సమావేశములో నిర్ణయింపబడెను

శ్రీనగర్‌కు వెళ్లు, కమీషన్ ప్రతినిధివర్గము ఆదివారం ఉదయం 9-30 గంటలకు పాలం విమానాశ్రయమునుండి బయలుదేరును. పడమటి కాశ్మీరుకు వెళ్లు ప్రతినిధివర్గం యెప్పుడు ప్రయాణమవవలసినదీ యింకా నిర్ణయము కాలేదు.

ప్రాక్, పశ్చిమ కాశ్మీర్ ప్రాంతములకు బయలుదేరి, వెళ్లి కమీషన్ ప్రతినిధివర్గములు రెండు, తిరిగి శ్రీనగర్‌లో కలుసుకొనినప్పుడు అక్కడ కమీషన్ మామూలు సమావేశము జరుగును."

రామపాదసాగర్

రామపాదసాగరు ప్రాజక్టు ప్రజల సంఘము తరఫున అధ్యక్షులు సర్ ఎస్. వి. రామమూర్తిగారు గురువారం 16 వ తేదీ ప్రధానమంత్రి కాళ్లగారిద్దకు, భక్తవత్సలంగారి వద్దకు రాయబారం పంపెదరు ఆదాడు 2 గ. కమిటీ సభ్యులసభ గ్రీమ్సరొస్టువంతో రామమూర్తిగారి బంగళాయందు జరుగును. సభ్యులంతా రాజాలని కార్యదర్శి కోరుచున్నారు

కల్తీ పదార్థాల కేసులు

మదరాసులో ఆహార పదార్థాలు కల్తీచేసి విక్రయించినందుకు 40 మందిపై కేసులు విచారించబడెను. అందులో 23 పాల కేసులందు రూ 1210 జరిమానా వసూలు చేయబడెను మూడు కేసులు సెయ్యి నూనెకి సంబంధించినవి, రెండు కేసులు కాఫీపవుడరు కల్తీ కేసులు

హోటలులో దొరబడుట

ప్రేమసాగరు, అను పంజాబు నివాసి కనిమరా హోటలులో ఎవరికి తెలియకుండ శనివారంనాడు ఒక గదిలో దొరబడి లోపలకు తాళంవేసెను ఆ గదిలో బసచేసిన జి వి చౌదరి (చల్లపల్లిరాజాగారి బంధువు) పచ్చుపరికి తిలపుతిప్పక తెరిచెనెను. పోలీసువారు వచ్చి తలుపులు బలంతోనా తెరచి అతన్ని అరెస్టు చేసిరి. అతను కమ్యూనిష్టని అనుమానంగా నుంది.

పొట్టి శ్రీరాములుగారికి శిక్ష

చెన్నపురి అసెంబ్లీ భవనము వద్ద పోలీసువారు పొద్దున్నను పోవద్దని అరెస్టు చేయబడిన పొట్టి శ్రీరాములుగారికి శనివారంనాడు రాయపేట కెంచి మేజిస్ట్రేటుగారు 3 నెల శిక్ష విధించిరి.

మీ లు కొన్న ధరను పట్టి రి హా ర మి వ్వ వ లె ను

మీ ం దా రీ రద్దు బిల్లు చర్చలో శ్రీ విశ్వనాథంగారి సూచన

గ్రెసు హైకమాండు ప్రమేయమునకు శ్రీ ప్రకాశంగారి విమర్శ

పట్నం, సెప్టెంబరు 11 · మద్రాస సభలో నేడు జమీందారీ రద్దు చర్చ కొనసాగింది

అల్లూరి సత్యనారాయణ రాజు మీందార్లకు స్వకతకమతం మొదవాని కిందలభించు ప్రమాణం 50 ఎకరాలకంటె గా ఉండరాదని ఒక నియమం పెట్టవలెనని సూచించిరి. భూమి పన్నేవారికే హక్కు కలుగునట్లు సమను రెవిన్యూ మంత్రిగారు నిరి. రైతులకు, స్వసాయకూలీలు ను రద్దు పరచవలసి యున్నది. కీ విధానంలో కూడా ఘోస్వామ్య రద్దు పరచవలసియున్నది.

లోపల రైత్వారీ శిస్తు విధానాడా సంస్కరించవలసియున్నది. తీభూములో శిస్తుల వ్యత్యాసాలు . దీనివల్ల పర్కారు రెవిన్యూ రచవచ్చును.

క్లాజు ప్రకారం మున్సిపాలిటీల ఎస్టేటుభూములపై పరిహారములో ప్రాప్రైటరుకు భాగం ఇచ్చుట రమని శ్రీ సత్యనారాయణ రాజు ప్పిరి.

ందారీలను రద్దు పరచగా ం అధీనంలోకి వచ్చు భూములను రాజకీయ బాధితుల కు ఈ సారములేని భూములను సినదని వారు మంత్రిగారిని కోరి దేశీయ స్వాతంత్ర్యాన్ని నిరోధించి యత్నించిన జమీందార్ల భూము తంత్ర్యసమరవీరుల కిచ్చుట న్యాయ చెప్పిరి.

వి. వి. మనుష్యామిపిల్లెగారు బిల్లు ంచుచూ ఉపన్యసిస్తి సించు చూ సూచనలు చేసిరి. శాసనం రైతు కు సరైన నిర్వచన మివ్వబడలేదు శాసనంద్వారా కృషికునికి ఉ కలుగుటలేదు. వారికి రైత్వారీ రావు. ఎస్టేటు ప్రాప్రైటర్లకు హారం అంత ఇవ్వరాదనిరి.

న్నేటి విశ్వనాథం గారు ఈబిల్లు ట్టట శ్రీ వెంకట్రావుగారి భాగ్య ప్పిరి. 1987-88 లోని కాంగ్రెసు ం, తరువాత వచ్చిన కాంగ్రెసు ల కృషికూడా ఈశాసనం యూ కు హేతువు. అంగు వల్ల వారిని కాంలైనా ఇప్పుడు అధికారము వారు నూచించు చవలసినది కాని కుగలేదు.

ందారీలు రద్దుకావలెనని అందరూ న్నదే. కాని ప్రస్తుత శాసనములో షయములను చర్చించవలసి . జమీందారీ శిస్తు విధానమును వలసినచో శాశ్వత పైపలాయితీ మీందారీలను రద్దుచేసినచో చాలి డిది. మిగతా భూములు ఎస్టేట్లుగా చుటకు తరువాత శాసనములు ఒక అపసరముపై అనులు జరుపబడి తేగాని వానికి జమీందారీలతో దు.

ందార్లను శిస్తువసూలు నిమిత్తమే ప్రభుత్వం నియమించినది. అట్టి రీలలో కొన్ని పరిస్థితులవల్ల ప్రభు శ్వత పైపలాయితీ తెచ్చినది రైతుల స్థితిగతులు, మెఖాసాలు, నవన్నీ సమగ్రముగా పరిశీలింప ఇప్పుడు ప్రస్తుతశాసనము నిమిత్తం పరిశోధన దానితో పోల్చినచో ప్పల్పం.

ందారీలను రద్దుచేయవలెనను వాద మందు అంగీకరింపబడినది కాని గవలెనెనుటలో కొన్ని భేదాభి లుండవచ్చును. అందువల్ల బిల్లు బలపర్చుచూ భిన్నాభిప్రాయ త్రం వెల్లడించగలరని శ్రీ విశ్వ రు చెప్పిరి.

ఈనాములను బిల్లునుండి మినహా ఊరుకున్నందువల్ల ఎట్టి లాభం 938 ఈనాములకు 1908 ఈనాము ంపబడిన భేదములేదు. కొందరి , రెవిన్యూమంత్రిగారు 1933 ఈ మినహాయించినారనుటపరికాదు కజ్ఞానం పరిగణించి వారు మిన దినారనుట సత్యమునను ఈనాం రిస్థితులను గమనించినచో వారికి తీ పట్టాదార్లకూ భేదములేదు. తీ పట్టాదార్లు అధికంగా అస్సెస్ కట్టుచున్నారు. అంతేభేదము. పాక్కులోని అని ఒకసభ్యు ంచిరి). కుడికరం హక్కులేవ పాచ్చు పరిహార మిచ్చుట ధర్మమనియు, ఈనాందార్లకు చాలా అన్యాయముజరుగుచున్నదని చెప్పిరి.

సభవారంతటితో ఫలహారములకు లేచిరి.

ఫలాహారానంతర చర్చ

ఫలహారానంతరం అసెంబ్లీసభ డిప్యుటీ స్పీకరు శ్రీమతి అమ్మన్నరాజాగారి అధ్యక్షతను తిరిగి సమావేశమైనది. ఎస్టేటు రద్దు చేయునపుడు అట్టి ఎస్టేట్ల యజమానులకు తగిన నష్టపరిహారము నిర్ణయించే బాధ్యత న్యాయస్థానాలకు వదలవలెనని మహాబూబ్ అలీబేగ్‌గారనిరి. జమీందారీలు, యినాములలో అస్తికి ప్రస్తుతపెట్టి ధర లభించునో ఆ మొత్తమునకు సరిసమానమైన నష్టపరిహారమిచ్చుట న్యాయమనిరి.

పెద్ద జమీందారులకన్న చిన్న జమీందారులకు ఎక్కువ పరిహార మివ్వవలెనని శ్రీ రొక్కం రామమూర్తిగారనిరి.

మునిసిపాలిటీలలో నుండే జమీందారుల భూములు సగభాగముగా రైతుకు జమీందారుకు పంచవలెనే మరతుచాలా అన్యాయమైనదని శ్రీ స్వామినాథన్ గారనిరి. ఈనాములను బిల్లునుండి మినహాయించుట తగదనియు చెప్పిరి.

శ్రీయుతులు కన్నియప్పన్, కోసల రాం, గరిమెళ్ల, కుమారస్వామి బిల్లును సమర్థించుచూ ప్రసంగించిరి. శ్రీ కుమారస్వామి చిన్న ఈనాందారులకు పట్టా లిచ్చుట మంచిదని సూచించిరి.

శ్రీ ద్రావిడి లింగరాజు ప్రసంగించుచూ, ఈనాందారుల నీ బిల్లులో చేర్చకుండా యుండినచో, ఈ బిల్లు ఎన్నడో చట్టమయ్యెడిదనిరి మంత్రిగారు అన్ని దారులను-సర్దార్లను కూడా-రద్దు చేసిన బాగుండును. అనేకులు బిల్లు విషయమై జోక్యము పుచ్చుకొని "చద్దికంటె ఊరగాయ ఘనము" అన్నట్లు అసలుబిల్లు కంటె, సంస్కరింపబడిన బిల్లును పెద్దదిగా చేసిరి అయ్యవార్లంగారిని చేయబోగా కోతి అయినది. ఏదిచేసినను రైతుకు ఉపయోగకరముగా ఉండుట అవసరము బుష్ కోట్లు ధరించి, ఇక్కడి మేము రైతులమే అని ప్రదర్శించుకొను వారి వలన రైతులకు లాభములేదు.

శ్రీ స్వామినాథన్: అధ్యక్షురాలికి నాదొక మనవి.

శ్రీ లింగరాజు: ఉక్కారుంగో (నవ్వులు.)

శ్రీ స్వామినాథన్ · అధ్యక్షురాలు నన్ను కూర్చొనమనవలెను గాని, మరొక సభ్యుడెట్లనవచ్చునా?

శ్రీమతి అమ్మన్నరాజా (డిప్యూటీ స్పీకర్) మిమ్ము కూర్చొనమనలేదు. ఆయనయే నాన్ ఉక్కారమాటే అనెను. (నవ్వులు)

శ్రీ లింగరాజు · ఆ, ఆది. నేను గౌరవ సభ్యుని కూర్చొనమన లేదు. (నవ్వులు) ప్రజాక్షేమమును వాంఛించినచో, భూమిని దున్నువాడికి ఎట్టి ఆందోళన లేకుండగా సేసి సర్వ సౌకర్యములను కలుగజేయవలెను దున్నువారికి భూమిపై హక్కుండరాదు అయితే మంత్రిగారు తయారుచేసిన పరిహార పద్ధతి చిరిగా అవగాహనగుటలేదు. ఇంత పరిహారమును ప్రభుత్వ మేల ఇవ్వవలెనో అర్థమగుటలేదు. స్తోమతు, శక్తి ఉన్నవారి దగ్గరనుంచి ఏదియో యొక విధముగా ధనమును సంపాదించి, పరిహార మిచ్చుట బాగుండునని లింగరాజుగారు సూచించిరి.

శ్రీ దినుమర్తి కుమారస్వామిగారు ఉత్తర సార్కారులలో విద్యావ్యాప్తికి యితర ప్రజోపకరమైన కార్యములకు అమోఘముగా సహాయ్యం చేసియున్నటువంటి జమీందారుల కెట్టి పరిహార మివ్వరాదని చెప్పుట కృతఘ్నతయే యగునని వారికి తగినంత నష్ట పరిహార మిచ్చి తీరవలెనని సూచించిరి.

శ్రీ తాతాచారి మాట్లాడుచూ బిల్లు నుంచి 1933 ఇనాముల సేల తొలగించిరో తమకు అర్థమగుటలేదనిరి. వెనక కొందరు క్రైస్తవ మతప్రచారకులు పొగ త్రాగుడు మంచిదా లేక మద్యపానము మంచిదా అని సెలల తరబడి తర్కించి, చివరకు పొగ త్రాగుడు కంటె, మద్యపానమే మంచిదని నిర్ణయించిరట. ఇది అట్లున్నది ఏమైనప్పటికి త్వరలో ఈ ఇనాములను కూడా మంత్రిగారు తొలగింతుమని చెప్పుట సంతోషకరము.

శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగించుచూ ఈ నాటికి బిల్లువచ్చుట సంతోషకరమే అయినను, జమీందారీలు రద్దగుచున్నవే కాని, రైతులకు కలుగు లాభముమాత్రము శూన్యమనిరి. రైతులకు ఈనాందార్లకు పేచీ లావాదేవీలు సృష్టించుటకే బిల్లు ఇప్పటికే తోడ్పడుచున్నది. ఎన్ని జమీందారీ గ్రామములలో 144 సెక్షన్ అమలులోనున్నవో సభవారు గ్రహింపవచ్చును. జమీందారులు, చట్టములను తమ కనుగుణముగా అన్వయింప చేసికొని, లాభములను పొందుచున్నారు. బ్రిటిషుప్రభుత్వంవారి చట్టములనే మనమింకనూ గౌరవించుచూ, రైతులకు హానికలుగచేయుచున్నాము. ఈ నాందారులవలన ఈబిల్లు ఇంత ఆలస్యమైనది. మనపద్ధతులను మార్చుకొనవలెను. రైతు అభివృద్ధికి, ఆదాయపు పెరుగుదలకు కాకుండా చేసిన ఎట్టిపనులైనను మనకు అనవసరము లేనిపోని అరాచకములును గ్రామములలో పుట్టకుండగాచూచి, సాగుచేసుకొనుచున్న రైతును భూమిని తొలగింపకుండెగా, త్వరలోనే ఇనాందార్లనుకూడా తొలగించుచూ చట్టమును చేయవలెనని లచ్చన్నగారనిరి.

శ్రీ ప్రకాశంగారు ప్రసంగించుచూ, కొద్ది దినములక్రిందట, బిల్లు ఏవిధముగా ఉండవలెనో అను విషయముపై తాము పోట్లాడవలసి వచ్చినదనిరి ప్రస్తుతము దానిని విరమించుట మైనది. నేడు ప్రభుత్వమువారిని చూచి జాలిపడవలసి వచ్చుచున్నది. హైకమాండువారు ప్రభుత్వమునుంచి సలహాలనివ్వ సిద్ధపడియుండిరి. అది సరియైనపద్ధతి కాదనే వాభావము. రాష్ట్ర శాసనసభలు స్వతంత్రముగా నిర్ణయములను జరుపవలెను హైకమాండ్ ఎంత తక్కువగా జోక్యము పుచ్చుకున్న అంతమంచిది. ప్రజాప్రతినిధుల నిర్ణయములను కాదని హైకమాండ్‌వారు తమ సూచనలను బిల్లులో ఇరికించుట దురదృష్టము. ఇకనుంచి మైనను హైకమాండ్‌వారు సలహాలనివ్వకుండా ఉందురనే ఆశించుచున్నాను. కాని ఈ ప్రభుత్వమువారు, మాకు మీ సలహా కావలెను అని హైకమాండ్‌వారిని అడుగుట కలవాటుపడినారు. హైకమాండ్‌వారు వీరి అలవాటుకు లొంగిపోయిరి. పరిహారమిచ్చు విషయములో, ఈ రాష్ట్రములోని పరిస్థితులనుగమనించి పద్ధతుల నిర్ణయింపవలెను. ప్రజలేమనుకొనుచున్నారో చూచవచ్చును. ప్రజలకునోరు ధైర్యముఉన్నచో, హైకమాండుకు ఇంక జోక్యము పుచ్చుకొనవద్దనియు, మంత్రులకు, మా అభిప్రాయముల కనుగుణముగ ప్రవర్తింపుమనియూ చెప్పెడివారు. కాని పాపము వారట్లు చేయజాలకపోయిరి. నే నిచట ప్రజాభిప్రాయమును వ్యక్తము చేయుటకే యున్నాను, అని ప్రకాశంగారు పన్యసించుచుండగ, సభ సోమవారము వాటికి వాయిదాపడెను.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 10: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగాగారు యీకింది ప్రకటన చేసిరి.

ప్రస్తుత జమీందారీ రద్దుబిల్లు నుండి యీనాములను మినహాయించవలెనని చెన్నరాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పార్టీవారు నిర్ణయించుట నాకు చాల విచారమును కల్గించినది ఈ నిర్ణయము అనేక మంది రైతుల తీవ్ర నిరాశకు గురి చేయగలదు. ఇంతకన్న ప్రకాశంపంతులుగారు 1938 లో యిచ్చిన సలహాను ఆమోదించి, జమీందారీ రద్దుబిల్లుతోపాటు యీనాముల రద్దు బిల్లు కూడ ప్రత్యేకంగా ప్రవేశపెట్టబడి యుండిన బాగుండియుండెడిది. ఇప్పుడు గడిమునుగురించి విచారించి లాభంలేదు. ఇప్పటికైనను మించిపోయిన దేమీలేదు. వెంటనే యీనాం బిల్లును ప్రకటించి దానిని అర్జెన్సువలె అమలు జరుపుట, 1936 ఈనాం చట్టము ననుసరించి యీనాములను సేద్యం చేయుచున్న రైతులను ఆ భూములనుండి యీనాంబిల్లు చట్టమునుబట్టి తొలగించకుండాచేయుట ప్రభుత్వ కర్తవ్యము. ఇది జరుగకపోయిన పక్షమున రాష్ట్రంలో సంభవించు కల్లోలములకు రాష్ట్ర కాంగ్రెస్ బాధ్యత వహించజాలదు.

రాజకీయబాధితులకు భూములు

రెవెన్యూమంత్రి సమాధానం

చెన్నపట్నం, సెప్టెంబరు 11 మదరాసు ప్రభుత్వ రెవెన్యూమంత్రి కళా వెంకట్రావుగారు నేడు అసెంబ్లీ ప్రశ్నల కాలంలో సలాంగారికి సమాధానముగా రాజకీయబాధితుల సలహాసంఘ సభ్యులకు ప్రత్యేకయోగ్యత లేమీ లేవని తెలిపిరి.

స్వామినాథన్‌గారికి ఈ కార్యకలాపం ఎంతవరకూ వచ్చినదనగా రెండురోజుల క్రితమే తాము సమాధానము చెప్పి ఉంటిమనియు, ఈ కార్యక్రమము మందంగా నడుస్తోందనియు, జమీందారీల రద్దుబిల్లు ముగియుటతో ఈ వ్యవహారము శీఘ్రగమనమున జరుగునని ఆశించుచున్నామనిరి.

శ్రీ నటేశన్ · ఎన్ని దరఖాస్తులువచ్చినవి? ఎందరికి భూములుఇచ్చిరి?

స · 13 వేలపై చిల్లర దరఖాస్తులు వచ్చినవి. 100 కి 10, 15 మందికి మాత్రము భూములు ఇవ్వడమైనది.

అన్వార్ పేదలైన హరిజనులనుండి భూములను రాజకీయబాధితులకిచ్చు సెపాన లాగుకుంటున్నారా?

స సస్యాభివృద్ధి కార్యక్రమంక్రింద 5 సం॥లే కాలు ఇవ్వబడెను. అయినా మరొక సం॥ము హెచ్చించితిమి. రాజకీయ బాధితులేగాక, పేదలైన హరిజనులకుగూడా భూము లిచ్చుచున్నారు. మరి పేదలైన హరిజనులనుండి భూములను తీసుకొనుటలేదు.

శ్రీ ఎన్. ఎం. ఆర్. సుబ్బరామన్ :—

మధురజిల్లాలో అన్ని భూములు ఉన్నవా కార్యక్రమము శీఘ్రగమనమున సాగుట లేదేమి?

స · చెర్యువగర్భాలను ఇచ్చుపందర్భాన ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు నిర్ణయానికి రావటంతోనే వ్యవహారం ముగియగలదు.

సలాంగారు - ఆర్థిక సహాయ మేమైన ఇచ్చెదరా?

స · - అట్టి ప్రజాసంస్థలు చాలాఉన్నవి. సహకారసంస్థలు ఉన్నవి.

రిజాఖాన్‌గారు - ఈ భూములు పుచ్చుకునేవారంతా గ్వలిసేద్యం చేస్తారా?

స - వారి ఉత్సాహంచూస్తే అట్లాగే కనిపిస్తోంది.

తెన్నేటి విశ్వనాథం · రొంపేరు ముదుపుప్రాంతంలో కొంతిమందిని భూమి నుంచి తొలగించినమాట వాస్తవమా?

స · ఇది చాలా చిక్కు సమస్య. 70, 80 లక్షలుపెట్టి రొంపేరు బాగుచేయ్యడానికి మంజూరైనది 18, 20 వేలు ఎకరాల కొత్తిసాగు అమలులోకి రాగలదు. కొంతభూమిని అమ్మి డబ్బును రాబట్టుటకు యత్నము జరుగుచున్నది హరిజనులు మున్నగువారు కొందరు భూమిని ఆక్రమించుచున్నారువారిని తొలగించవలైనది.

శ్రీ గరిమెళ్ల కుమారస్వామి గాంధీ ఆజ్ఞానుసారము వైశ్యకులవెళ్ళకనిర్మాణకార్యక్రమం నివ్వర్తించుచుండిన దేశసేవకులకు భూములిచ్చెదరా?

స. ఇవ్వకుండుటకు ప్రభుత్వమువారి తీర్మానము.

కందస్వామిపిళ్ళై రెవెన్యూబోర్డు ఉత్తర్వులు భూముల ఇచ్చుటకు అభ్యంతరములుగా నున్న మాట వాస్తవమా? అట్లయిన వాటిని మార్చెదరా?

స: రెవెన్యూబోర్డువారి ఉత్తర్వులను మార్చెదమని వాగ్దానము చెయ్యము. రాజకీయ బాధితులకు భూములిచ్చుటకు ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వబడినందున వాటిని మార్చవలసిన పనిలేదు.

అంజలి అమ్మాళ్‌గారు భూము లెన్నటికి ఇస్తారని అరవంలో అడుగగా రెవెన్యూ మంత్రిగారు సాధ్యమైనంత త్వరలో ఇస్తారని తమిళంలోనే చెప్పిరి.

కన్నియప్పన్‌గారికి సమాధానంగా కలెక్టర్లకు, సభ్యులకు సంఘర్షణలేదని మంత్రిగారు చెప్పిరి.

జమీందారీ ఉద్యోగులు

సలాంగారికి సమాధానంగా రెవెన్యూ మంత్రిగారు ఆంధ్రరాష్ట్ర జమీందారీ ఉద్యోగుల దగ్గరనుంచి ఎట్టి విజ్ఞప్తి రాలేదనియు, అందరినీ ప్రభుత్వము తీసుకొనదనియు, ఒక రాయబారము ప్రభుత్వము వద్దకు వచ్చెననియు అది ప్రభుత్వ ఆలోచనలో నున్నదనియు చెప్పిరి. ఉపప్రశ్నలకు సమాధానముగా జమీందారీలు రద్దయినవారు అందరు జమీందారీ పుర్కోసులను సర్వీసులోకి తీసుకొందురనియు, సమర్థులైనవారిని పుంచుకొని మిగతావారిని ఒక నెల నోటీసు యిచ్చిగాని, ఒక నెల జీతము ఇచ్చిగాని పంపివేయుదురనిరి. విజయనగరం జమీందారీ ఉద్యోగులనుంచి విజ్ఞప్తి వచ్చినదనియు, ఉద్యోగులను తీసివేయులోపున పరిహారమిచ్చెయ అధికారము ప్రభుత్వమునకు లేదనిరి. నిజంగా శిస్తు వసూలు చేయువారు జమీందార్లుగాక ఉద్యోగులగనుక వారికి పరిహారమిచ్చెదరా అని రొక్కం రామమూర్తిగారడుగగా ఇచ్చుటకు వీలులేదని మంత్రిగారనిరి జమీందారులకు ప్రియులై ఉన్నవారి సందర్భములే దనియు, దుష్ప్రచారమునకు కారకులైనవారిని తీసివేసెదమనిరి.

సెలవలు

రైల్వే సలహార శాలలందును, పుస్తకశాలలకు వారపు సెలవులు లేకుండా చేయుటకు కారణం ప్రయాణీకుల సౌకర్యమునకేనని కార్మిక మంత్రి సీతారామిరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిరి.

నాన్‌పవర్ ఫ్యాక్టరీ ఆక్టు

సలాంగారికి సమాధానంగా పుగాకు బాగుచేసే వ్యాపార సంస్థలకు నాన్ పవరు ఫ్యాక్టరీఆక్టు వర్తింకుండనియు, గుంటూర్ జిల్లాలో వచ్చేమాసంలో చట్టము నమలు పరచి సిబ్బంది నియమింప బడునని పరిశ్రమలమంత్రి చెప్పిరి.

మంత్రుల ప్రయాణాలు

ప్రశ్నలకాలంలో చాలామంది తమిళ మంత్రులు సభలో లేరనియు, ప్రధాని లేరనియు సాధారణముగా ప్రధానికి బదులు శాసనసభా నాయకులు సమాధానములు ఇచ్చుచుందురనియు, సభ జరుగుచుండగా మంత్రులు ప్రయాణాలు చేయుట క్రమముగా దనియు, సభ్యుల హక్కులను రక్షించుట అధ్యక్షుల బాధ్యతగారాదని కోసలాంగారు అడిగిరి మంత్రులు శాసనసభ్యులనీ విధంగా బాధీకరించుట తగునా అని ఏగం అమీరుద్దీన్ అడుగగా ఈ విషయమై విచారించెద మనియు, మంత్రులు లేనందున కొన్ని ప్రశ్నల తాము ఇమడ్చ లేదనియు స్పీకరు చెప్పిరి

మంత్రులు సభ జరుగుచుండగా ప్రయాణాలు మాను కొనవలెనని ప్రధాని కోరినటుల తెలియుచున్నది.

పాకిస్థాన్ ఆర్థికశక్తినిగూర్చి భారత ఆర్థికవేత్తలజోశ్యము నిజమవుతున్నది

(స్వకీయ విలేఖరి)

కరాచీ, సెప్టెం 11· పాకిస్థాన్ ప్రభుత్వము అంతరంగిక క్లిష్ట పరిస్థితు లెదుర్కొనుచున్నట్లు గూఢిగా విదితమౌతున్నది. ముఖ్యంగా సరిహద్దురాష్ట్రము లోనూ, పంజాబులోనూ తీవ్రమైన అలజడి చెలరేగుచున్నది.

సరిహద్దురాష్ట్ర ప్రభుత్వంపై ఖాన్ సద్దాలో ఇంకిర్ పాగించిన తిరుగుబాటు రాష్ట్రంలో నిర్బంధ ఖురాన్ పఠనం, అహోరాత్రరల పెరుగుదల, కాశ్మీర్ గందరగోళం, ఈసమస్యలన్నిటితోనూ విసుగు చెందినకొందరు ముస్లిం లీగర్లుఎల్లుచూ కాశ్మీలలో కలియుట, ఆక్రోశ్ సమావేశము, వీటికి మాటికీ మంత్రివర్గ సమావేశాలు, ఇవన్నీ సరిహద్దురాష్ట్రం ఏ దుస్థితిలో ఉన్నదో స్పష్టీకరిస్తున్నవి.

ఈపరిస్థితులనూ, లీగ్ శాసనసభ్యులలోనూ, మంత్రులలోనూ వస్తున్న ఆందోళనలనూ మనసులో పెట్టుకుని పాకిస్థాన్ కేంద్ర ప్రభుత్వం అసలు రాష్ట్రాలనే రద్దు చేయుట కాలోచించుచున్నది కాయిదే ఆజామ్‌కూడా తన ఆర్థిక సలహాదారు మాంక్టన్ యిచ్చిన పైమాదిరి సలహా పట్ల సుముఖంగా ఉన్నట్లుతోస్తున్నది.

పాకిస్థాన్ ఆర్థికంగా స్వశక్తిపై నిలవలేదని భారత ఆర్థికవేత్తలు జోస్యం చెప్పారు. ఆజోస్యం నిజమౌతున్నది. పాకిస్థాన్ ప్రచారశాఖ ఎంత డాబులు కొట్టినా ఆర్థిక పరిస్థితులు ఎంత అసంతృప్తికరంగా ఉన్నవో రోజూ వెల్లడి అవుతూనే ఉన్నవి.

పాకిస్థాన్ కు చక్కని రాబడిని చ్చే ప్రత్తి పంట ఇటీవల వచ్చిన సింధునది వరదలవల్లా, వర్షాలవల్లా అపారనష్టం పొందినది. వరదలు రాకమునుపు ఈ యేటి ప్రత్తిపంట 18½ లక్షల బేళ్లు ఉంటుందని ప్రభుత్వం అంచనాపెట్టుకున్నది. కాని వరదలవల్ల 8½ లక్షల బేళ్లు నాశనమై, సుమారు 12 కోట్ల రూపాయలు నష్టం రాగలదని అంచనా వేయబడినది. అంతేకాక ఆర్థికమంత్రి సగర్వంగా చెప్పుకున్న పాకిస్థాన్ బడ్జెట్ కూడా ఈ వరదలవలన తారుమారైనది. ముఖ్యంగా పాకిస్థాన్‌కు ఆహారధాన్యాలు బాగా అధికమయ్యే సూచనలు కన్పిస్తున్నవి. 1,50,000 టన్నుల ఆహారధాన్యం తక్కువ కావచ్చును.

కరాచీలో ఘోరమైన దుండగచర్యలు జరుగుతున్నవి. చూడగా, చూడగా, కరాచీ పూర్వపు బ్రాన్డ్‌నగరం మళ్లీ అయ్యేటట్లున్నది. జూదము, మోసము, దొంగతనం, బజార్లలో కత్తిపోట్లు, ప్రభుత్వధనమును అధికారులు హరించుట, శీఘ్రకత్తింపులు, బిచ్చగాళ్ల దౌర్జన్యం, పశువుల దొంగతనం, లంచాలు, ఇవన్నీ సామాన్య విషయాలైపోయినవి. వీటికి నరికట్టుటకు ప్రభుత్వము పోలీసు బలగము నభివృద్ధి చేయుచున్నది.

ఇండియానుండి తూర్పు, పశ్చిమ పాకిస్థాన్‌లకు వచ్చే అగంతుకులపై పర్మిట్ నిబంధనలను విధించి వారి సంఖ్యను తగ్గించుటకు ప్రభుత్వము ఆలోచించుచున్నది.

పాకిస్థాన్‌లో విద్యాభివృద్ధి వెనుకపడినది ప్రస్తుతము విద్యపై ఏమీ శ్రద్ధ చూపుటలేదు.

ఆజాద్ కాశ్మీరు వాయకుడు సర్దార్ ఇబ్రహీంఖాన్‌కు అనుకూల ప్రచారము విరివిగా జరుగుచున్నది ' భారత యూనియన్‌పై దురాక్రోపణలు 'చేస్తూ ఇటీవల అగంతకల్పనలతో ' ఒక సినిమా తీయబడినది.

దాదూ నాయకర్‌లు కమ్యూనిస్టులట

ప్యాస్‌పోర్టు జప్తుకు

ద. ఆఫ్రికా ప్రభుత్వసాకు

కోవాన, సెప్టెంబరు 11 : ద.ఆఫ్రికా ప్రభుత్వ దేశాంగశాఖవారు దాదూగారి ప్యాస్‌పోర్టు జప్తు విషయమై ఒకప్రకటన గావించుచు యిట్లు చెప్పుచున్నారు

"డా॥ దాదూగారును, డా॥ నాయకర్ గారును సెప్టెంబరు 17 తేదీన విమానములో ప్యారిసుకు బయలుదేర, సన్దేశించిరని తెలిసెను. ఈ వ్యక్తులిద్దరు కమ్యూనిస్టు ఆకర్షణను చురుకుగా సాగించువారు. పట్టుదలతో శాసనధిక్కారము గావించుచుండినవారు దేశములోను,విదేశములలోను ద. ఆఫ్రికాకు ప్రతికూలముగా ప్రచారము సాగించుచుండినవారు. ఈ కారణములచేత యూనియన్ ప్యాస్‌పోర్టులవల్ల చేకూరు అధికారములను, రక్షణమును వారి కొసంగి విదేశములలో వారు ద ఆఫ్రికా ప్రతికూల ప్రచారము సాగించుట సుకరము గావింప ప్రభుత్వమువారు సిద్ధముగా లేకుండిరి. ఈ కారణములచేత వారి ప్యాస్‌పోర్టులను ఉపసంహరింప ప్రభుత్వమువారు నిశ్చయించిరి. తమ ప్యాస్‌పోర్టులను అధికారులకు ఒప్పజెప్పవలసినదిగా వారుకోరబడిరి. డా॥వారూ అట్లు చేయలేదు. గత రాత్రి ఒకవిమానములో ఎక్కి అయిన ప్రయత్నించెను. అందుపై ఆయన ప్యాస్‌పోర్టు జప్తుగావింపబడెను."

ఇందు విషయమై డా॥ నాయకరుగారిట్లు చెప్పిరి· "రోశాంగమంత్రి ఉత్తరువుల ననుసరించి ప్యాస్‌పోర్టును నా కంద జేయుతాను నిరాకరించుచుండెనని స్పీక్ ఇమిగ్రేషన్ ఆఫీసరు చెప్పెను. కారణము లేమియు అతడు తెలుపలేదు. పౌరస్వత్వములను భంగపరచు ఈచర్యను చర్చించుటకు త్వరలో నేటాలు, ట్రాన్సువాలు సమష్టి సత్యాగ్రహ సంఘసమావేశము జరుగును. ప్రజలు తమకు యిష్టమైనప్పుడు, ఇష్టమువచ్చినచోటికి వెళ్లుటను ఆ పుణ్యయూనియన్ ప్రభుత్వ చర్యను నిరసించుటలో బిరోపీయులు, బిరోపియేతరులు గూడా మనస్సుమన సుందురని మేము విశ్వసించుచున్నాము"

రాణిపేటలో గల ఈస్టు ఇండియా డిస్టిలరీసు పంచదార ఫ్యాక్టరీకార్యవహారకర్తలను ప్రానిక్యూమను చేయుమని 1948 మార్చిలో ప్రభుత్వము ఉత్తరువు చేసినమాట వాస్తవమేనని, ఆతరువాత పైఫ్యాక్టరీ కార్యకర్తలు పనిలోనుండి బర్తరపు చేసిన 6 గురు సుమాస్తాలను తిరిగి పనిలో చేర్చుకొని బర్తరపు చేసిన నాటినుండి అర్జూడాకేసును ఫలితము తెలిసేవరకు వారలకు జీతాలిచ్చుటకు ఫాక్టరీ అధికారులు అంగీకరించియుండబట్టి ప్రానిక్యూమను గర్యను ఆపియుంచుమని జిల్లా మేజిస్ట్రేటుకు ప్రభుత్వం ఉత్తరువు చేసియున్నట్లు పరిశ్రమలమంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు మహ్మద్ సలాంగారి ప్రశ్నకు సమాధానం చెప్పిరి.

రివిన్యూ డిపార్టుమెంటులో బంధ్రోతుల తగ్గింపు

రవిన్యూశాఖలో 6 యేండ్లు సర్వీసుతో ఖాయమైయున్నటువంటి బంధ్రోతులను ఎత్తివేయమని ప్రభుత్వము ఉత్తరువు చేసినదా యని శ్రీ ఓ. చెంగంపిళ్ళగారి ప్రశ్నకు సమాధానంగా ఆ విధమగు ఉత్తరవును ప్రభుత్వం జారీచేయలేదని రివిన్యూ మంత్రిగారు చెప్పిరి. ప్రభుత్వవ్యయము తగ్గించు విషయమై సూచనలు చేసేందుకు నియమింపబడిన కమిటీవారి సలహాపై యిటీవల పనినుండి తొలగింపబడిన బంధ్రోతులలో తాత్కాలిక జవానులతోపాటు ఖాయమైన బంధ్రోతులను కూడ బహుశా తాత్కాలికముగా తొలగించుట జరిగియుండవచ్చునని యు, అట్టివారికి మూడు నెలల నోటీసు నొసగడమైనదనియు తెలిపిరి. ఈ విధమున తొలగించివేసిన పర్మనెంటు బంధ్రోతులను త్వరలోనే యితర ఖాళీలలో నియమించి వారి సర్వీసులో కలిగిన అంతరాయమును తుమించుటకు అవకాశం కలుగునని కూడా ఆశించుచున్నట్లు రివిన్యూమంత్రిగారు చెప్పిరి.

రాజకీయ బాధితులకు భూములు

భీమవరం, సెప్టెంబర్ 9: పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు విశ్వనాథ అయ్యరుగారు నేడు రాజకీయ బాధితులకు యివ్వదలచిన భూములనుచూసి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, తాసిల్దారుగార్ల సహాయంతో రాజకీయబాధితుల దరఖాస్తుల పరిశీలించి, మొత్తం 6 గురికి భూములు మంజూరు చేసినారని తెలిసింది

(స్వ. వి)

ప్రథమ భారత యుద్ధ నావ 'ఢిల్లీ'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 ఈ 15న ఉ॥ 9-30కు ప్రథమ భారత యుద్ధనావ (క్రూయిజరు) ఎమ్. ఎస్. ఐ ఎస్. ఢిల్లీ బొంబాయి హార్బరుకు వచ్చును రాగానే, అది భారత నౌకాదళ పర్యవేక్షణాధిపతికి అభివందనము గావించును. ఈ యుద్ధనావ బ్యాలియర్డ్ పేరుకు రాకాసి భారత సేనకు చెందిన పదాతి, నౌక, విమాన దళములవారు నావకు స్వాగతమొసంగెదరు. భారత ప్రధాని పండిత నెహ్రూ బొంబాయిగవర్నరు, రక్షణశాఖ మంత్రి, బొంబాయి ప్రధాని నావమీదికి 11 గంటలకు వచ్చెదరని తెలియుచున్నది. వారికి అభివాదనములు గావింపబడును. ప్రధాని నావను పరిశీలించి, నావికుల నిద్దేశించి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించెదరు. సా॥ 4, 5 గంటల మధ్య పత్రికల వారికి నావలో అల్పాహార విందుగావించెదరు. భారత నౌకాదళ పతాకాధికారి 'కృష్ణ' అనుచిన్న నావలోనడి సముద్రములోని యుద్ధనావను ఆహ్వానించి తన పతాకాను యుద్ధనావపై ప్రతిష్ఠించును. ఇందుకు సంబంధించిన ఉత్సవమును సముద్రములోనుండియే రేడియో ద్వారా ప్రసారం చేసెదరు. (ఆ. ప్రె)

చెన్నపట్నమును చెరిసగ ము గా పంచవలెను

భాషారాష్ట్ర విచారణ సంఘమునకు అనంతశయనంగారి సూచన

మదరాసు, సెప్టెంబరు 12: నేడు మధ్యాహ్నం భాషారాష్ట్ర విచారణసంఘమువారు శ్రీ అనంతశయనం అయ్యంగారు, ఇండియా యూనియన్ పార్లమెంటు డిప్టీ స్పీకరుని విచారించినారు. వారు కె. వరదాచారి, ఆర్. వెంకటరాజులు కలసి సాక్ష్యమొసంగిరి. అయ్యంగారు తమ ప్రణాళికను ఢిల్లీలో సమర్పించి యుండిరి.

నేటి యుద్ధ వాతావరణమునందు హైదరాబాదు చిక్కులతోను వంటనే రాష్ట్ర విభజన యుక్తమేనా అని జగతు సారాయణులాలుగారి ప్రశ్నకు బదులు చెపుతూ అయ్యంగారిట్లనిరి — ఆంధ్రరాష్ట్రవాంఛ ఒకతరంక్రిందటినుండి గలదు. శాసనసభలు అనేకసార్లు తీర్మానించినవి. సైమన్ కమిషన్ను ఆంధ్రులు బహిష్కరించకుండినచో 1936 లోనే ఒరిస్సాతోబాటు ఆంధ్రరాష్ట్రం నిర్మించి యుండెడిది. కేంద్రపాలితప్రదేశాలు కన్నడ సరిహద్దు నిర్ణయింపబడింది. మదరాసు నగరం విషయంలో తప్ప యింకేమిహద్దు వివాదంలోను తగవులేదు. కాంగ్రెసుశాస్త్రులు విభజింపబడిన పద్ధతిని అనుసరించుటతో వెంటనే భాషారాష్ట్రాలను విభజించవచ్చును. మదరాసు నగరం రెండు రాష్ట్రాలకు ముఖ్యపట్నంగా నుండవచ్చు. ఉత్తరభాగం ఆంధ్రలో, దక్షిణభాగం అరవరాష్ట్రంలో కలవవచ్చు.

"ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పడితేనే హైదరాబాదులోనున్న ఆంధ్రుల రక్షణకు శ్రేయోరంగానా జిల్లాల రక్షణకు వీలగును అని 11 ఆంధ్రజిల్లాలతో కలసియున్నవి. హైదరాబాదులో చిక్కు ముదరకుండానే ఆంధ్రరాష్ట్రం రూపొందుట అవసరం. మదరాసులో అన్ని భాషల కలపూరగంప మంత్రివర్గం ఉండుటచేతనే హైదరాబాదు-మదరాసు సరిహద్దులందు రక్షణ లేర్పాటులు యితర సరిహద్దులందున్నంత దిట్టంగా లేవని ఢిల్లీలో అనుకుంటున్నారు"

ఆంధ్రరాష్ట్రం యిస్తే యితరులకు గూడ ప్రత్యేక రాష్ట్రాలు యివ్వవలసిరావదా అనే ప్రశ్న కు బదులు చెపుతూ యితర రాష్ట్రాలకు ఆంధ్రకున్నన్ని సదుపాయాలు లేవనియు, ఆర్థిక పుష్టం లేదనియు, వాటినిగూర్చి ఇంకా ఎంతో పరిశోధన జరగవలసియుందనియు చెప్పిరి

రాయలసీమ ప్రతికూలత

రాయలసీమ ప్రతికూలతగూర్చి అడుగ 1934 నుండి 45 వరకు రాయలసీమకు కేంద్ర శాసనసభలో ఏకైక ప్రతినిధిగా నుండిన అయ్యంగారు, రాయలసీమ జనబాహుళ్యంలో ఆంధ్రరాష్ట్రానికి ప్రతికూలత లేదనిరి. ఆర్థికంగా వెనుకబడియున్నందున కొందరు నాయకులు రాజకీయార్థిక రక్షణలు కోరుచున్నారు. శ్రీ బాసు ఒడంబడికలో అవి గలవు. సర్కారు నాయకులు వాటిని యిప్పటికి అమలు జరుపుతామనే అంటున్నారు. వారి మాట నమ్మవచ్చు. కాన్యూ రిజర్వు నుండి కొంతభాగం రాయలసీమ ఆర్థికాభివృద్ధికి "కొనలపు మెట్టు కార్పొరేషను" అని స్థాపించి ప్రత్యేకించవచ్చును. 10 సంవత్సరాల వరకు, శాసనసభల ప్రాతినిధ్యంలో జనాభాను బట్టి కాక, రాయలసీమవారికి యింకను ఎక్కువ యివ్వవచ్చును. ఈ యేర్పాటులన్నీ చూడ పూనా పాక్టునకు లోబడి యిచ్చుటకు వీలుగలదు. ఏ కారణంవల్లనైన అట్లు చేయ వీలులేక పోయినా, పానగల్ సుబ్బరామస్వామి వంటియిద్దరు ప్రధాన మంత్రులను, సర్ క. రా. రెడ్డి, సర్ రాధాకృష్ణను వంటి మేధావులను దేశానికిచ్చిన రాయలసీమ, సర్వదా తనలోనే యుండే నెల్లూరు జిల్లాతో కలసినచో ప్రత్యేకాంధ్ర రాష్ట్రంలో వెనుకపడునని భయపడ నవసరంలేదు. అప్పుడు రెండు భాగాలకు జనసంఖ్య యించుమించు సరిసమానంగానే యుండగలదు. ఆంధ్ర రాష్ట్రం ఎంటనే స్థాపించుటకు సిద్ధంగా నున్నామని ప్రధాని నెహ్రూగారు నవంబరులోనే కేంద్ర శాసనసభయందు వాగ్దానం చేసిన విషయం జ్ఞాపకం చేసి, వారు ప్రస్తుతం యిష్టపడనే ప్రశ్నయే ఉదయించదని అయ్యంగారు కమిషనువారికి సూచించిరి.

కోటిరెడ్డి, కదిరప్ప, నాగయ్యగార్లు

తరువాత శ్రీ కె. కోటిరెడ్డి, శ్రీ కదిరప్ప, స్వ నాగయ్యగార్లు, కడప శాసనసభ్యులు సాక్ష్యమొసంగిరి. వీరును రాయలసీమ ప్రజలంతా ఆంధ్రరాష్ట్రంలో చేర అగుకూలంగానే యున్నారని స్పష్టపరిచిరి. మదరాసు నగరం భౌగోళిక ఆంధ్రరాష్ట్రంలో చేర్చ వీలులేకచో చెన్నపట్నం సేయాలికాని జనసంఖ్యనుబట్టి నిర్ణయించరాదనిరి. చుట్టు తెమిళ ప్రాంతంలో మదరాసునగరం ద్వీపంవలె నుండుట సత్యంకాదనిరి. శ్రీశాన్ పాక్టును ఎవ్వరు నిరాకరించలేరు కనుక, కోస్తా నాయకులు దాన్ని వీలయినంత వరకు మన్నింతురనే నమ్మకము, దాన్ని చట్టంలో యిమిడ్చవచ్చునియే నమ్ముచున్నామనిరి

ప్రత్యేక రాష్ట్రాని కుండవలసిన కనీస ఆదాయం జనసంఖ్య ప్రమాణాలగూర్చి అడిగిన జగతు నారాయణగారు, "లాంచిను వంటి చిన్నరాష్ట్రం ప్రత్యేకంగా నుండి గిట్టినచో, ప్రత్యేక రాయలసీమరాష్ట్రంలో నుండుట కెందు కంగీకరించరు" అని అడుగ కోటిరెడ్డిగారు, "చిన్నరాష్ట్రంలో నుండుట కన్న ఆర్థికంగా బలంగల పెద్ద రాష్ట్రంలో చేరుతే నుంచిరికాదా" యని బదులు చెప్పినట్లు తెలియుచున్నది

కమిషను కార్యదర్శి లెవర్ గారు, సభ్యులు జగతు నారాయణాలు గారు స్పెషలు ఆఫీసరు రత్నంగార్లు శనివారం రాత్రి మద్రాసుకు పోయి ఆక్కడ రెండు రోజులు సాక్ష్యం విచారించి, తిరిగి సభ్యులను వెంటబెట్టుకొని రాయలసీమలో కలుసుకొందురు. కమిషను విచారణ మదరాసులో 16 వ తేదీవరకు జరుగును.

ముగ్గురు కమ్యూనిస్టుల మరణ శిక్ష

27 గురికి యావజ్జీవ శిక్ష

తిరువనంతపురం, సెప్టెంబరు 10 1946 సెప్టెంబరులో ఆలెప్పీ సమీపమున గల పున్నప్ర అనేచోట మిలిటరీ పోలీసులపై ఎదురుతిరిగి ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు ఒక హెడ్ కానిస్టేబులుకు ప్రాణహాని కలుగజేసిన కమ్యూనిస్టులమీద తేబడిన కేసులో శ్రీ పి. ఆర్. పద్మనాభరావుగారు స్పెషల్ జడ్జి యీ దినం తీర్పు నొసగిరి. ముగ్గురు కమ్యూనిస్టులకు మరణశిక్ష 27 గురికి యావజ్జీవ శిక్ష కొందరికి కారాగృహ శిక్షలు విధింపబడెను 41 మందిని వదలివేసిరి

సి. పి. సరిహద్దు

సైనిక కమీషనరుకు సర్వాధికారములు

నాగపూరు, సెప్టెంబరు 11. సి పి రాష్ట్రమంతటా ముఖ్యంగా హైదరాబాదు నానుకొనియున్న సి పి. రాష్ట్ర జిల్లాలలో, ఏవిధమైన మిలిటరీ, పోలీసు బందోబస్తు చేయబడినదో, నేటి సాయంత్రం సి. పి. ప్రధాని పండిత్ రవిశంకర్ శుక్ల, హోంమంత్రి పండిట్ డి. పి. మిశ్రా శాసనసభలోని కాంగ్రెసుసభ్యుల సమావేశంలో వివరించేసిరి.

గత మూడురోజులలోనూ జరిగినపరిస్థితుల పరిణామమువలన ఏ క్షణంలోనైనా యుద్ధం ప్రకటింపబడవచ్చునని స్పష్టం కావుటచేత, శాంతిభంగంకలిగించే దుష్టశక్తులను కఠినంగా ఎదుర్కొనవలసినదని సరిహద్దుజిల్లాలలోని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం క్రొత్తఆజ్ఞలను జారీచేసినది ఆయా జిల్లాలలో సాయుధపోలీసు బలములను సమృద్ధిచేయుట మేకాక, హోంగార్డులనుకూడా అక్కడక్కడ విరివిగానిలిపి ఉంచడమైనది. సి. పి. హైదరాబాదుల మధ్యనున్న 700 మైళ్ల సరిహద్దులోనూ సుస్థిరమైన శాంతియున్నదని అధికారవర్గాలు తెలుపుతున్నారు.

బీహార్‌లోని భారతసైనిక కమీషనరు హెచ్. యస్. కామత్ నిన్న సంధ్రమంగా నాగపూరువచ్చి, పరిస్థితులు విమర్శించి ఎంత కఠినచర్యలు తీసుకొనుటకైనా తగిన అధికారములనుపొంది తిరిగి తన స్థానమునకు వెళ్ళిపోయాడు.

కార్పొరేషను ఎన్నికలు

తూళసరిహద్దుసంఘం అభ్యర్థులు

మదరాసు, సెప్టెంబరు 13 మదరాసు కార్పొరేషను ఎన్నికలంగు పోటీచేయుటకు అభ్యర్థులుగ నిలచినవారిలో 18 గురిని తమిళ సరిహద్దు సంఘం కార్యకర్తలవారు తమ అభ్యర్థులుగా నిన్న సాయంకాలం ప్రకటించేసి ఎన్నుకొనిరి. ముత్తురంగ మెదల్యార్లు, డా॥ పి. సుబ్బరాయనుగార్లు యీఎంపిక చేస్తున్నప్పుడు, కె. వెంకటస్వామినాయుడు, టి. చంగల్వరాయనుగారుకూడ ఆహ్వానింపబడిరి. వారాంచిన అభ్యర్థులలో వెంకటస్వామినాయుడుగారుతప్ప ఆంగ్లులు లింకన్వర్గులేరు, మిగిలిన డిరెక్టరులకుగూడా అభ్యర్థులను ఎంచి తోడ్పడదలచిరి.

జిన్నా ఆకస్మిక మరణం

(1 వ పేజీ తరువాయి)

ముగా నుండె ఆగిపోవుటవలన, సెప్టెంబరు 11 వ తేదీ రాత్రి 10-25 గంటలకు కరాచీలో దివంగతుడయ్యెనని, పాకిస్థాను ప్రధాని మంత్రులు, సంతాప తప్తహృదయముతో ప్రకటించుచున్నారు.

"సోదరి ఫాతిమా జిన్నాకు, జిన్నా కుటుంబీకులకు, పాకిస్థాన్ ముస్లిములకు, పాకిస్థాన్ మంత్రులు హృదయ పూర్వక సామధురాతి తెలుపుకొన్నారు.

"పాకిస్థాన్ జాతిజనకుడు గతించెను. ప్రపంచములో తెల్లా పెద్దదైన పాకిస్థాన్ రాజ్యనిర్మాణమునకు, ఆయన దూరదృష్టి అప్రతిహతమైనదీక్ష, కార్యదక్షత ఏ కారణము. ప్రపంచములో తమ కృషి ఫలితమును కళ్లారా చూచగలిగిన అదృష్టము యేకొద్ది మందికో ఉండును. రేపు జీవితకాలంలోనే తన కృషిఫలితమును కళ్లారా చూచగలిగిన అదృష్టవంతుడు పాకిస్థాన్‌ను సాధించి తరువాత తనపని అయిపోయినదికదా అని విశ్రాంతి తీసుకొని కూర్చొనలేదు. కడపటి ప్రాణవాయువు ఒదిలేవరకూ గూడా, తాను సాధించిన పాకిస్థాన్‌ను బలపరచుటకే నిరంతరము అలసట అనునది యెరుగకుండా పనిచేసెను. ఆయన మరణం పాకిస్థాన్ ప్రజలకు ఒక ఆశనిపాతం వంటిది. కాయిదే ఆజాం తమకు చూపిన ఉత్తమ ఆదర్శము లతో పాలగు వారు, యీ ఆశనిపాతమువంటి సంఘటనకు సహనముతో తాళుకొనుటకు తమ వాయకుడు పృష్టించి వదలిపోయిన పాకిస్థాను నేడకు ఆత్మార్పణ చేయుదురని, పాకిస్థాన్ ప్రభుత్వం విశ్వసించుచున్నది.

ప్రధాని లియాకత్ అలీ సంతాప సందేశం

కరాచీ, సెప్టెంబరు 12. పాకిస్థాన్ నిర్మాత మహమ్మదాలీ జిన్నా మరణించిన సందర్భంలో పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ ప్రజలకు ఈ కింది సందేశాన్ని ఇచ్చినారు.

"భగవంతుడు మన ప్రియనాయకుడిని తీసుకొని వెళ్లినాడు. మన జాతీయ జీవనంలో అతిక్లిష్టదశలోనే ప్రస్తుతకాలంలో, ఎంకా ఆయన నాయకత్వం అవసరమైన ఈ క్లిష్ట పరిస్థితులలోనే ఆయన మనకు కాపుండా పోయినాడు. ఇప్పుడు మన ప్రజలు దుఃఖానికి లోనుగాక పాకిస్థాన్ సేవలో నిమగ్నులై ఉండగలమని తిరిగి ప్రతిజ్ఞలు స్వీకరించవలెను. నేను, మంత్రివర్గంలోని ఇతర సహచరులు ఇదివిధంగా దీక్షను స్వీకరిస్తున్నాము. పాకిస్థాన్ సాధించినవిధంగ కాయిదే ఆజాం ఎటువంటి కార్యభారాన్ని నిర్వహించాడో వాటిని కొనసాగించగలమని ధిగవంతుని పాక్షిగా మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము. కాయిదే ఆజాం స్వయంగా నిర్మించిన పాకిస్థాన్‌ను రూపు బలిష్టమైన దేశంగా తయారుచేయుటమే మనం చేయవలసిన మహత్తర కార్యం.

మనలను విడిచివెళ్లిన ఆ పాకిస్థాన్ నిర్మాతపట్ల మనకుగల గౌరవ ప్రేమలను వెల్లడించుటానికి అత్యుత్తమమైన మార్గం ఆయన మనకు బోధించిన ఉన్నతశయాలను అనుసరించి పాకిస్థాన్‌ను బలపరచటమే. పాకిస్థాన్‌ను బలపరచటలోనే కానీ, దాని సంపదల నభివృద్ధిచేయటంలోనే కానీ, పాకిస్థాన్ ప్రజలు ప్రభుత్వముచేసిన ప్రతిపనీ, గతించిన మన జాతీయజనకునికి స్మారకచిహ్నంగా ఉండగలరు. మనజాతి అంతా దుఃఖసముద్రంలో మునిగిఉన్న ఈ సమయంలో నేను ప్రజలకుఇచ్చే సందేశం ఇదే. ప్రజలు తమ దుఃఖాన్ని దిగమింగుచు, ఉజ్జ్వలంగా పాకిస్థాన్‌ను తయారు చేయవలెనని కాయిదే ఆజాం కన్న కలలను నిజం చేయమని తిరిగి నేను ప్రజలకు హెచ్చరిస్తున్నాను. కాయిదే ఆజాం కోరిక కూడా అదేవిధంగా ఉండి ఉంటుంది"

జిన్నా మరణకారణం

జిన్నా నిన్న సాయంత్రం 4½ గంటలకు, రాజధాని వదిలిపెట్టిన 2 నెలలకు కరాచీ చేరుకున్నాడు ఆయన తన సొంత విమానంలో సోదరితో కలిసి వచ్చినాడు. ఆయన జులై 4 వ తేదీన క్వెట్టా కూ, అక్కడనుండి 6 వ తేదీన జియారత్ (బెలూచిస్థాన్) కూ వెళ్లినాడు. జియారత్‌కు వెళ్ళిన నాలుగైదు రోజులకు ఆయనకు ఇన్ఫ్లుయెంజా జ్వరంవచ్చినట్లయినది. కాని ఆ జబ్బు పరిపరి తిరగబెట్టి నయం కావటం జరిగినది. అప్పుడాయనకు బ్రాంకైటిస్ కూడా వచ్చినది ఆగస్టు 13 వ తేదీనుండి ఆయన క్వెట్టాలో ఉన్నారు. క్వెట్టాలో ఉన్నంతకాలమూ జబ్బు తిరగ బెడుతూ ఉన్నప్పటికి అవసర రాజకీయ కార్యాలన్నిటికి నాయకత్వం వహిస్తూనే ఉండేవాడు.

ఆయన నిన్నమధ్యాహ్నం విమానంలో క్వెట్టానుండి బయలు దేరి 4½ గంటలకు కరాచీ విమానాశ్రయంలో దిగి తన భవనానికి వెళ్ళినాడు. కాని అక్కడ ఆయనపరిస్థితి విషమించి రాత్రి 10-25 లకు గుండె ఆగిపోయి మరణించినాడు. ఆయన సోదరి ఫాతిమా జిన్నా, మన్లరు వైద్యులు, ఆయన సన్నిహితోద్యోగులు కొందరు చివరి క్షణాల్లో ఆయనపక్కన ఉన్నారు.

పాకిస్థాన్ ప్రధాని లియాకతాలీఖాన్, ఆతనిభార్య మొదటవచ్చారు వారి వెంబడే పాకిస్థాన్ ప్రధాన కార్యదర్శి మహమ్మదాలీ, ఆతనిభార్య, సింధు గవర్నర్ హిదాయతుల్లా ఆతనిభార్య, ఇతర పాకిస్థాన్‌మంత్రులు ప్రభుత్వ భవనానికి వచ్చారు.

ప్రభుత్వ ప్రత్యేక సమావేశం

నిన్నరాత్రి 12-45 లకు పాకిస్థాన్ ప్రభుత్వం అత్యవసరసమావేశం జరిపినది. సమావేశం తెల్లవారుజామున 4 గంటలవరకూ సాగినది. తమ జాతీయ నిర్మాత అంత్యక్రియలను అత్యంతప్రభవంగా జరిపి గౌరవించటానికై వీరు ఆలోచనలు జరిపినట్లు తెలుస్తున్నది.

కరాచీ నగరమంతా దుఃఖంలో మునిగిపోయినది. ప్రభుత్వ భవనాలన్నిటిమీదా జండా సగంవరకూ దించబడినది. పత్రికలన్నీ పెద్దపెద్ద ఘాటాలతో జిన్నా మరణవార్తను ప్రధానంగా, ప్రకటించినవి. జిన్నా స్థాపించిన 'డాన్' పత్రిక ఒక్క సంపాదకీయాన్ని వ్రాసినది. పాకిస్థాన్ పర్లిల్లాలి (లాంగ్ లివ్ పాకిస్థాన్) అని ఆ సంపాదకీయానికి పేరుపెట్టబడినది. నగరంలో కార్లు ట్రాములు అన్నీ నిలిచిపోయినవి. హోటళ్లుకూడా మూసివేయబడి నగరజీవనమంతా స్తంభించిపోయినది.

అంత్యక్రియల సన్నాహాలు

జిన్నాశరీరం ఈ వేళ సాయంత్రం (12 తేదీ) 3 గంటలకు సైనికగౌరవాలతో ఊరేగించబడుతూ ఖనన ప్రదేశానికి తీసుకొని పోబడుతుంది. సాయంత్రం 5 గంటలకు అంత్యక్రియలు జరిగినమీదటసమాధి చేయటం జరుగుతుంది. వివిధదేశాల రాయబారులు, పాకిస్థాన్ మంత్రులు ఉద్యోగులు అంతా ప్రభుత్వభవనందగ్గర 2½ గంటలకు చేరుకుంటారు.

పాకిస్థాన్ గవర్నర్ జనరల్ జిన్నా మరణించటంవల్ల పాకిస్థాన్ ప్రధాని, ఇతర ప్రతినిధులు అక్టోబర్ 11 వ తేదీన లండనులో జరిగే అధికారవేళ ప్రధానుల సమావేశానికి రాలేక పోవచ్చును కనుక సమావేశపు ఎర్పాట్లలో మార్పుజరిగే అవకాశం ఉన్నదని లండన్లో భావించబడుతున్నది.

శ్రీప్రకాశ్ గారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 పాకిస్థాన్‌లోని భారతప్రభుత్వ హైకమిషనర్ శ్రీ ప్రకాశ్ గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారి తరఫున, జిన్నాగారి అంత్యక్రియలకు హాజరుకాగలరు.

పాకిస్థాన్ ప్రధానికి రాజాజీ సానుభూతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 భారత గవర్నర్ జనరల్ సి రాజగోపాలాచారిగారు పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌గారికి ఈ కింది సంతాప సందేశాన్ని అందజేశారు

"ప్రియమైన మిత్రమా"

ఈ విచార సమయంలో నా తరఫున, నా ప్రభుత్వం తరఫున, నా ప్రజలతరఫున మీకు, మీ ప్రభుత్వానికీ మీ ప్రజలకు హృదయపూర్వక సానుభూతిని అందజేస్తున్నాను. ప్రతి కఠిన పరీక్షను, ప్రతి విషాద పరిస్థితిని ఇతోధికంగా అధిగమించే శక్తి సామర్థ్యాలను భగవంతుడు మనకు ఇచ్చుగాక."

భారత గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు మిస్ ఫతిమా జిన్నాకు ఈ కింది సందేశాన్ని పంపించారు

"ప్రియసోదరీ,

నేను, మా ప్రభుత్వం, మా ప్రజలు మీకు, మీ ప్రజలకు గాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము ఈ సంక్షోభసమయంలో ఇండియా, పాకిస్థాన్‌లలోని ప్రజలంతా ఒక్కటై ఆకాశం వైపుకు తిరిగి గౌరవపూర్వకంగా ప్రణామం చేయుదురు గాక! మన జీవిత పరీక్షలన్నిటినీ మనం అధిగమించకలిగేదముగాక!"

నెహ్రూ సంతాప సందేశం

భారత ప్రధాని నెహ్రూ లియాకత్ అలీఖాన్‌గారికి ఈ క్రింది సంతాప సందేశమును పంపారు

కాయిదే ఆజాం జిన్నా మరణమువల్ల పాకిస్థాన్ పొందిన ఘోర నష్టమునకు భారత ప్రజలతరఫున, ప్రభుత్వంలో నా సహచరుల తరఫున, నా తరఫున పాకిస్థాన్ ప్రభుత్వానికి, ప్రజలకు మా హృదయపూర్వక సానుభూతిని తెలుపుచున్నాము. మా సంతాప సందేశమును దయచేసి జిన్నా కుటుంబానికి అందజేయవలసినదని కోరుచున్నాము."

ఢిల్లీలో సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: పాకిస్థాన్ గవర్నర్ జనరల్ మహమ్మదాలీ జిన్నా మరణవార్త ఢిల్లీలో మిక్కిలి సంతాపాన్ని కలిగించినది. ఈ వార్త ఢిల్లీకి రాత్రి 2 గంటలకు చేరినది. స్థానిక పత్రికలన్నీ ఈ వార్తకు ప్రధానంగా మొదటిపుటమీద, దుఃఖసూచకంగా నల్లటి అంచులతో ముద్రించినవి హిందూస్థాన్ టైమ్స్ పత్రిక ఒక పుటనిండా యీ వార్తనే ప్రకటించినది. పత్రికలమ్మే కుర్రవాళ్లు యీ విషయాన్ని తెలియజేస్తూ కేకలు వేయటంతోనే ఢిల్లీ ప్రజలు ఈ వేళ మేల్కొన్నారు

ఢిల్లీ ప్రభుత్వ భవనంపై జండా సగానికి దించబడినది. దుఃఖసూచకంగా గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు ఈ వేళ సాయంత్రం విదేశ రాయబారులకు ఇవ్వనున్న విందును అపివేశారు.

బొంబాయి

మహమ్మదాలీ జిన్నా మరణవార్త, ఆయన రాజకీయ జీవితానికి ఎంతో కాలం రంగస్థలంగా వున్న బొంబాయి నగరంలో తీవ్రసంతాపాన్ని కలిగించినది. ఈ వార్తను ప్రధానంగా ప్రకటించిన పత్రికలు చాలా విరివిగా అమ్ముడుపోయినవి. ముస్లిములు అధికంగానుండు ప్రాంతాల్లో దుకాణాలు వెంటనే మూసివేయబడినవి. నేటి సాయంత్రం, బొంబాయి శాసన సభలో ప్రధాని మొదలగు సాయకుడు ఎ ఎ. ఖాన్ అధ్యక్షతన ఒక సానుభూతి సమావేశం జరుగుతుంది. (బొంబాయి శాసనసభ లీగ్ పార్టీలో యిప్పుడు అన్ని మతాలవారికి ప్రవేశం ఈయబడినది) నేటి రాత్రి బొంబాయి మసీదులన్నిటిలోనూ ప్రత్యేక ప్రార్థనలు జరుగుతవి

విదేశాల సంతాపం

లండన్, సెప్టెంబర్ 12: మహమ్మదాలీ జిన్నా మరణవార్త బ్రిటిష్ ప్రభుత్వ వర్గాలలో తీవ్రదిగ్భ్రాంతిని కలిగించినది. అక్టోబర్ 11 వ తేదీన ఇక్కడజరుగనున్న అధికారవేళ ప్రధానుల సమావేశంలో ఆయనను కలుసుకోగలమని బ్రిటిష్ అధికారులు ఎదురుచూస్తున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యసంబంధాల మంత్రి సోయెల్ బెకర్ వెంటనే కరాచీలోని బ్రిటిష్ హైకమిషనరుకు ఈకిందిసందేశాన్ని పంపినాడు

"పాకిస్థాన్ గవర్నర్ జనరల్ మరణం నల్లతీరనిస్థానాన్ని పొందిన మిస్ జిన్నాకు, పాకిస్థాన్ ప్రధానికి నా సంతాపాన్ని తెలియజేయండి"

అమెరికా

వాషింగ్టన్‌లో ఒక అమెరికా ప్రభుత్వోద్యోగి మాట్లాడుతూ ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశాంగమంత్రి మార్షల్ మొదలైనవారు సంతాపాన్ని సూచించే లోపుగా అమెరికా సంతాపాన్ని తాను సూచిస్తున్నానని అన్నాడు. "పాకిస్థాన్‌కు స్వాతంత్ర్యం సంపాదించినవారిలో జిన్నా అగ్రగణ్యుడు, ఇండియాతో పాకిస్థాన్ సంబంధాలు విషమంగా ఉన్న సమయంలోనే ఆయన గతించినాడు." అని ఆతడు అన్నాడు.

పాకిస్థాన్ రాజకీయ రంగం నుండి జిన్నా నిష్క్రమించాడు కనుక, ఇంకా భారతదేశాన్ని విభజించే ఉంచవలెనన్న పూనిక ముస్లిములకు ఉంటుందో లేదో చూడవలసి ఉంటుందని అమెరికా రాజకీయవర్గాలు అన్నారు.

డాన్ హెచ్చరిక

'పాకిస్థాన్ పర్లిల్లా' అన్న శీర్షికతో జిన్నా స్థాపించిన 'డాన్' పత్రిక ఈ క్రిందివిధంగా వ్రాసినది. ఈ పత్రిక ఇండియాలో నిషేధించబడినది.

"మహమ్మదాలీ జిన్నా పాకిస్థాన్ కొరకే జీవించి దానికొరకే మరణించినాడు. వర్ణ జాతీతమైన, ఈ దుఃఖంలో కూడా పాకిస్థాన్ ప్రజలు, ప్రపంచంలో అన్ని విషయాలకన్నా పాకిస్థాన్ భద్రత, పాకిస్థాన్ అభివృద్ధి ఎక్కువగా పరిగణించవలెనని జ్ఞాపకం ఉంచుకోవలెను.

జిన్నా మరణించినప్పటికీ మనం నిరాశ్రయులం కాలేదు. ఆయన ఆత్మ మనను పురికొల్పుతూ ఉంటుంది. ఆయనదగ్గర అనుభవం గడించినవారు ఇంకా మనతోనే ఉన్నారు. ఎప్పుడు ఏ విధంగా ప్రవర్తించవలెనని జిన్నా అభిలషిస్తాడో అది వారికి బాగా తెలుసు. ఆ విషయంలో శత్రువులుకాని మిత్రులుకానీ సందేహపడనక్కరలేదు. పాకిస్థాన్ ప్రభుత్వం ఇన్నాళ్లుగా, జబ్బుతో ఉన్న నాయకుడ్ని క్రమపెట్టకుండా తమంతట తామే కార్యభారం నిర్వహిస్తున్నారు.

ఈ వేళ పాకిస్థాన్ ప్రముఖుడొకడు జిన్నానుగూర్చి ఈకిందివిధంగా ప్రసంగించినాడు "పాకిస్థాన్ నిర్మాత, పాకిస్థాన్ జాతి జనకుడు ఇక లేడు. ఆయన పోవటంలో ఒక ఋజుమార్గవర్తకుడు గతించినాడు ముస్లిములలోనూ, పాకిస్థాన్‌లోనూ ఆయనకు గల దృఢవిశ్వాసమే ఆయన రాజకీయనీతికి మూలసూత్రంగా ఉండేది ఆయన రాజకీయ వేత్తృత్వము, దార్శనిక, తర్కనైపుణ్యము, ఇవన్నీ ఆయన ముస్లిం జాతీయనాయకునిగా చేసినవి. కాని ఆయన ఎన్నడూ తనకొరకు వేటినీ కోరలేదు. తన జీవితమంతా ఎంతో ఉన్నత సమాజంలో గడిపిన ఆయన ప్రజాసామాన్యాలకు ప్రియనాయకుడు కాగలిగినాడు. విషయ నిరూపణవల్లనే ఆయన అనుచరులను సంపాదించినాడు దీనివల్లనే వారు ఆయనకు విశ్వాసపాత్రులైనారు"

మదరాసు రేడియో

సెప్టెంబరు 14 మంగళవారం

7 గ. స్వాగతం, 7-10 తె. వార్తలు. 7-20 రికార్డులు. 7-30 ఎం. ఆర్. గణపతి పాట. 8-15 టాకీ రికార్డులు. 8-30 తె. అమృతవల్లి. 1-0 గ. మహిళామండలి. స్లీడరుగారి భార్య, కె వి. మాణిక్యంగారి ప్రసంగం. 1-30 ఇ. వార్తలు. 1-40 ఫిల్లు రికార్డులు. 2-5 తె. వార్తలు. 2-15 హైస్కూళ్లకు తెలుగులో. మలేరియా, సర్ రోనాల్డు రాసుగార్లగూర్చి డాక్టరు ప్రసంగం. 2-45 రికార్డులు. 4 ఎస్. ఆర్. వెంకటేశము పాట. 5-30 పి. వి. రామస్వామయ్యరు ఫిడేలు. 6 ఇ. వార్తలు. 6-30 గ్రామస్తుల కార్యక్రమం కొండవదహనం, పురాణ కాలక్షేపం. కీర్తన వాగ్గేయంగూర్చి ప్రసంగం. 7-15 తె. వార్తలు. 7-30 కృష్ణ రాయబాగంగూర్చి ఉన్నవ లక్ష్మీనారాయణగారి ప్రసంగం. 7-45 అల్లతూరు సోదరులపాట 9. ఇ వార్తలు 9-10 పి. ఎస్. మహాదేవయ్యరు పాట. 10 నాగస్వరం.

వివేకానంద కాలేజీ యందు దేశభాషల సంఘం యాజమాన్యమున, ప్రముఖ సరు మా. వెంకట రంగయ్యగారు తెలుగులో "స్వాతంత్ర్యమా అధినివేశ స్వత్వమా" అను విషయమున 13 వ తేదీ సాయంకాలం 4-30 గ. ఉపన్యసింతురు

ఐరోపా ఖండ రాజ్యాల ఆర్థిక సహకారసంస్థ

ప్యారిసు, సెప్టెంబరు 11 ఐరోపా ఖండ రాజ్యాల ఆర్థిక సహకార సంస్థ యొక్క వ్యవహారమండలి ప్యారిసు నగరములో సమావేశమైనది. అమెరికా విదేశాంగమంత్రియగు మార్షలు నిర్ణయించిన పథకముప్రకారముగా యూరోపులోని ఏ 16 రాజ్యాలకు ద్రవ్యసహాయము అమెరికా ప్రభుత్వమువారిచే చేయబడుచున్నదో, ఆ 16 రాజ్యాలకు యీ సహకారసంస్థ యీదినమున సూచించిన మొత్తమును అప్పుగా యిచ్చుటకు నిర్ణయించినది. ఈ సహకార సంస్థకు పెట్టుబడి పెట్టిన రాజ్యాలలో బ్రిటను అగ్రస్థానము వహించుచున్నది. 28 కోట్ల 20 లక్షల డాలరులను యిచ్చుచున్నది. యితర రాజ్యాలు యీ 1948-49 సంవత్సరములో చేర్చేవారు మొత్తములను యీ సంస్థకు మూలధనముగా నిచ్చును.

బ్రిటనకు యీ సంస్థద్వారా యివ్వబడే అప్పు మొత్తము 126 కోట్ల 30 లక్షల డాలర్లు-ఫ్రాన్సుకు 98 కోట్ల 90 లక్షల డాలర్లు, ఇటలీకి 60 కోట్ల 10 లక్షల డాలర్లు, జర్మనీలోని పుష్కయ ఆక్రమిత ప్రాంతములకు (బ్రిటిషు, అమెరికను) 41 కోట్ల 40 లక్షల డాలర్లు, ఆస్ట్రియాకు 21 కోట్ల 70 లక్షల డాలర్లు, గ్రీసుకు 14 కోట్ల 60 లక్షల డాలర్లు, జర్మనీలోని ఫ్రెంచి ఆక్రమిత ప్రాంతానికి 10 కోట్ల డాలర్లు, అయిర్లాండుకు 7 కోట్ల 90 లక్షల డాలర్లు, టర్కీకి 5 కోట్ల డాలర్లు, స్వీడెనుకు 4 కోట్ల 70 లక్షల డాలర్లు, అయిస్‌లాండుకు 1 కోటి 10 లక్షల డాలర్లు, ట్రీస్టీకి 1 కోటి 80 లక్షల డాలర్లు, నార్వేకు 8 కోట్ల 40 లక్షల డాలర్లు గ్రీసు కున్నూ టర్కీకిన్ని నిర్ణయింపబడిన మొత్తములకంటె ఎక్కువ మొత్తములు పరమితికి డాలరు కిమ్మతు సరకును తెప్పించుకొనుటకు అదేశములు తమ పథకములను నిర్మాణించుకొనవచ్చునని ఈ యూరోపియను రాజ్యాల ఆర్థిక సహకారమండలి ప్రకటించెను. మార్షలు పథకము ప్రకారముగా స్విజర్లాండుకు యీ సంవత్సరము ద్రవ్యసహాయం అవసరంలేదనియు పోర్చుగలుకు సహాయం ఇతర విధములుగాలభింపగలదనియు మార్షలు పథకమునకు అధిపతియైన పాలుహాఫ్‌మాన్‌గారు కొన్నిమాసాక్రిందటనే ప్రకటించిరి.

ఆ యా యూరోపియను రాజ్యాలకు పై జెప్పిన ద్రవ్యమొత్తములు నిర్దయము తెలియజేయబడును. ఆయా రాజ్యాలవారు తమకు నిర్ణయింపబడి

సమితికి వెళ్లుచున్న హైదరాబాద్ ప్రతినిధివర్గరహస్య ప్రయాణం

కరాచీ చేరుకున్నట్లు పాకిస్థాన్ రేడియో ప్రకటన! హైదరాబాద్ ప్రజల ఆశ్చర్యం

హైదరాబాద్, సెప్టెంబరు 11. ఐక్యరాజ్యసమితికి పోవు హైదరాబాద్ ప్రతినిధివర్గసారథులు, నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్, శ్యామసుందర్ అను ప్రతినిధివర్గములోని మరియొక సభ్యుడు నేటి మధ్యాహ్నం కరాచీకివచ్చినారని పాకిస్థాన్ రేడియో రాత్రి చేసిన ప్రకటన హైదరాబాద్‌లోని ప్రజలను ఆశ్చర్యమునే ముంచివేసినది. ఐక్యరాజ్యసమితికి పోవు హైదరాబాద్ ప్రతినిధివర్గము సంస్థానమునుండి ఎప్పుడు బయలుదేరునని పత్రికా విలేఖరులడిగిన దానికి సమాధానం ప్రభుత్వాధికారులు నేటి ఉదయంవరకు చెప్పలేకపోయిరి. ప్రతినిధివర్గమునకు కావలసిన ప్రయాణ సౌకర్యములను కటగగచేయవలసిందనినిజాం ప్రభుత్వము ఇండియా ప్రభుత్వమునకు అనేకమార్లు విజ్ఞప్తిచేసిందనీ, దీని విషయమయి - ఇండియాప్రభుత్వ సమాధానం కొరకు ఎదురుచూచు చున్నామనీ మాత్రమే వారు చెప్పుచూవచ్చిరి. కరాచీకి వెళ్లినవారు ఎప్పుడుబయలుదేరినదీ, ఏ విమానంలో వెళ్లినదీ తెలియుటలేదు.

నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ నేటి మధ్యాహ్నం 12 గంటలకే హైదరాబాద్ శాసనసభలో కనుపించెను. ప్రతినిధివర్గంలోని మిగిలినసభ్యులు యింకా హైదరాబాద్‌లోనే ఉన్నారని పాకిస్థాన్ రేడియో ప్రకటన లన స్పష్టమగుచున్నది. హైదరాబాద్ శాసనసభాధ్యక్షుడు, ప్రతినిధివర్గంలో సభ్యుడు అగు శ్రీ పాదరావు యింకను హైదరాబాద్‌లోనే ఉండెను.

సమితికిపోవు హైదరాబాద్ ప్రతినిధివర్గము కరాచీకిచేరినదని పాకిస్థాన్ రేడియో చేసిన ప్రకటనను నిరాకరించుటగాని, ఖండించుటగాని యిక్కడి అధికారవర్గాలు చేయకపుభావంగానున్నవి. కాని రాత్రి వెలువడిన నిజాం ప్రభుత్వ ప్రకటనఒకటి, హైదరాబాద్ ప్రతినిధివర్గం ఒక ప్రత్యేక విమానంలో బొంబాయినుండి కరాచీ వెళ్లుటకు అనుమతియివ్వలసిందన్ననిజాం ప్రభుత్వం కోరికను ఇండియాప్రభుత్వం నిరాకరించినదని, తెలియజేసెను.

"హైదరాబాద్ ప్రభుత్వము తరఫున సమితికిపోవు, వ్యక్తిగాని వ్యక్తులనుగాని ఇండియాప్రభుత్వం గుర్తించదు. అందుచే వారికి మామూలు ప్రయాణీకులకు ఒసంగబడు సౌకర్యములే యివ్వబడునని ఇండియాప్రభుత్వం తెలియజేసినది." అని ఆ ప్రకటనలో కలదు. స్వ. వి.

కరాచికి దొంగచాటుగా నిజాం ప్రతినిధుల ప్రయాణం

హైదరాబాదు, సెప్టెంబరు 11. ఐక్యరాజ్యసమితికి ఇండియాపై పిర్యాదు చేయబోయే నిజాం ప్రతినిధి వర్గం నేటిసాయంకాలం కరాచీ చ్చినదని పాకిస్థాన్ రేడియో ప్రకటించినది.

నిజాం విదేశాంగమంత్రి, ప్రతినిధివర్గ నాయకుడు అయిన నవాబు మొయిన్ నవాజ్ జంగు ఇంటివద్ద ఇక్కడ కనుక్కోగా, "ఎక్కడికో వెళ్లారని మాత్రమే సమాధానమువచ్చినది. ప్రతినిధివర్గంలో సభ్యుడుగావెళ్లవలసిన నిజాం శాసనసభాధ్యక్షుడు శ్రీపతిరావు, ప్రతినిధివర్గం కరాచీకివెళ్లనట్లే తనకు తెలియదనీ, వెళ్లే ఎప్పుడో మధ్యాహ్నం "రహస్యం"గా వెళ్లి ఉంటారనీ అన్నాడు నిమ్మజాతుల ప్రతినిధి శ్యామసుందర్ కూడా వెళ్లవలసి ఉన్నను అతడింకా ఇక్కడే ఉండిపోయాడు

నిజాం ప్రతినిధులు కరాచీకివచ్చిరనీ పాకిస్థాన్ రేడియో చేసిన ప్రకటన అధికారికత్వ ధ్రువపడలేదు. భారత ప్రభుత్వము నిజాం ప్రతినిధులకు ప్రత్యేకసౌకర్యములనిస్వ నిరాకరించినదని మాత్రము హైదరాబాదు రేడియో ప్రకటించినది.

కరాచి, సెప్టెంబరు 11. ఐక్యరాజ్యసమితి సమావేశములకు పోజరయ్యే నిమిత్తం ప్యారిస్‌కు విమానములో బయలుదేరిన, హైదరాబాద్ ప్రతినిధివర్గం యీరోజు కరాచికివచ్చినది. నవాబ్ మొయిన్ జంగ్ నవాజ్ నాయకత్వమున బయలుదేరి యీ ప్రతినిధివర్గం ఆదివారం ఉదయం లండన్‌కు బయలుదేరును. అటనుండి ప్యారిస్‌కు వెళ్లుమ ప్రతినిధివర్గ కార్యదర్శి జహీర్ అహమ్మద్ యిదివరకే లండన్‌వెళ్లి అక్కడ ఉన్నాడు

గాంధిస్మారకనిధి

అహమ్మదాబాదు, సెప్టెంబరు 10. గాంధీ జాతీయ స్మారకనిధికి అహ్మదాబాదు విల్లు యజమానుల సంఘం ఇవ్వనిశ్చయించిన 50 లక్షల రూ. విరాళమునూ త్వరగా పూర్తిచేయవలసిన దని సభ్యులందరూ విజ్ఞాపించబడినది.

భారత ప్రభుత్వము అన్నింటికి సిద్ధముగ నున్నది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10. హైదరాబాదు వ్యవహారముతో కాశ్మీరు పోరాటమును ముడిపెట్టి పాకిస్థాను ప్రయత్నించుచున్నదని రోజురోజుకు రూఢిఅవుచున్నది. పక్షమురోజులుగా వట్టి ప్రచారమే గాక తూర్పు పశ్చిమ బెంగాలు సరిహద్దులందు సంఘటనలు ఎక్కువ అయినవి హైదరాబాదుతో యుద్ధము సంభవించే విషయమున, పాకిస్థాన్ ముస్లిము జనాభా చాలా ఆందోళన చెందుచున్నదనీ, ఒకవేళ నిజముగా పోరాటమునకే సంభవించిన, కాశ్మీరులోనూ, సరిహద్దు రాష్ట్రములోను నిర్వహించవలసిన కార్యక్రమములను ఒట్టి, తమ ప్రజను అదుపులో నుంచు పని తమశక్తికి మించిన పని అని పాకిస్థాను సైనిక అధికారులు తెలిసినట్లు తెలియుచున్నది. ఇలా తెలియజేయవలసినదని పాకిస్థాను ప్రభుత్వమే ప్రేరేరింపబడియుండవచ్చును ఈవాదములో అంతర్యము తెలియనిదికాదు. కొత్తదికాదు. కాశ్మీరు విషయంలో కూడా ఇదే విధమైన ప్రచారం ఆరంభించి పాకిస్థాన్ ప్రభుత్వమువారి అధికారులు దుండగిగ్రేడ్రకు సాక్షాత్తు సహాయము చేయుచుండగా తమకేమీ సంబంధము లేదని చెప్పిరి. అలాగే ఇప్పుడు సరిహద్దు సంఘటనలు ఎక్కువయిన అదే విధమైన సాకును చెప్పుటకు ముందే ప్రయత్నపడుచున్నట్లున్నది. భారతప్రభుత్వమునకు పాకిస్థాను ఎత్తులు తెలియక పోలేదు. అందువల్ల కాశ్మీరులో పోరాటము ఉధృతమైనా, సరిహద్దులో సంఘటనలు పెరిగినా మన ప్రభుత్వము, మన సైనికాధికారులు అందుకు సిద్ధముగానే యున్నారు. పాకిస్థానుతో యుద్ధమునుగనే ఎవరు - వాంఛించకపోయినా, అన్ని విధములైన సంఘటనలను ఎదుర్కొనుటకు సిద్ధముగానే యున్నారు. అన్ని వర్గములు ఆశాభావముతోనున్నారు. పాకిస్థాను భారత సంబంధములలో ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిని గూర్చి కాశ్మీరు కమీషనుకు ఇదివరకే తెలియబరచడమైనది. కాశ్మీరు యుద్ధ ప్రతిపాదన పట్ల భారత ప్రభుత్వము ప్రదర్శించిన రుజుమార్గధోరణి అన్ని దేశములు హర్షించినట్లు తెలియుచున్నది. భద్రతామండలి తానుచేసిన తీర్మానానికి కారణము లేమైనప్పటికి, కమీషను ఇక్కడికి వచ్చిన తరువాత సంగతి సందర్భములను స్వయముగా చూచి పాకిస్థానకు అనుకూలము కాని నిర్ణయములకు వచ్చినది. సత్యమును బట్టి మరొకనిర్ణయమునకు వచ్చుటకు వీలు లేదు. కాబట్టి "స్పష్టీకరణాలు" అను మిషతో సర్ జఫరుల్లాఖానుగారు కాలయాపన ఆరంభించికి ఆయన విదేశాంగ వ్యవహారములను నడుపుపద్ధతికి పాకిస్థానులోని మితవాదులకు విసుగుగా యున్నదనీ అందుల్ల అంతర్జాతీయ న్యాయకోర్టులో జడ్జిపదవిని ఇప్పించుటకు ప్రయత్నించుచున్నారని తెలియుచున్నది కాశ్మీరు కమీషను ప్రయత్నముల ఫలితములు ఎలా ఉండిపోయినప్పటికీ కాశ్మీరులో భారతసేనలు ఒక క్షణముకూడా తన పట్టును సడలింపవు. అతి కష్టపరిస్థితులను అధిగమించుచూ వారు ధైర్యముగా పోరాటమును సాగించుచున్నారని చెప్పవచ్చును.

నెహ్రూకు నిజాం సమాధానం

హైదరాబాద్, సెప్టెంబరు 11 ఇండియా సైన్యములు నికిందరాబాద్‌లో పునః ప్రవేశించుటకు తాను అనుమతించనని పునరుద్ఘాటించుచు నిజాం నవాబు నిన్న ఇండియా ప్రధాన మంత్రి నెహ్రూకు తంతి పంపినట్లు తెలియుచున్నది ఇండియా ప్రధాన మంత్రికి పోస్టుద్వారా పైతంతి ప్రతికూడ ఒకటి పంపబడెన

ఇండియా సైన్యములు నికింపరాబాదులో ప్రవేశించే యెడల అనేక విషమ ఫలితములు రాగలవనీ, వాటికి హైదరాబాద్ ఎంతమాత్రం బాధ్యత వహించబోదనీ కూడ నిజాం నవాబు తెలియజేసెను. రజాకార్ సంస్థను రద్దుచేయవలసిందన్న దానికి జవాబిచ్చుచు, సరిహద్దు సంఘటనలను, కమ్యూనిస్టు దురంతాలను అరికట్టుటకుగాను పుట్టిన సంస్థ రజాకార్ సంస్థ అని నిజాం నవాబు చెప్పినట్లు తెలియుచున్నది. రజాకార్ సమస్యను శాంతి పరిస్థితులలో పరిష్కరించవచ్చును.

సంస్థానమును తుడిచివేయవలెనను ఉద్దేశము లేదు

బల్దేవ్ సింగ్ ప్రకటన

"డెల్హీ డూన్, సెప్టెంబరు 11. "హైదరాబాద్ సంస్థానమును తుడిచిపెట్టివేయవలెనని భారతప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. ఒకవేళ సంస్థానంతుడిచిపెట్టుకొని పోయినయెడల అందుకు బాధ్యత యావత్తు సైజాందే."

కేంద్ర కోరినదల్లా, యితర సంస్థానములోవలె హైదరాబాద్‌లో గూడా బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పవలెనని, హైదరాబాద్‌లోని ప్రజలందరికీ సరిసమానమైన హక్కులుండవలెను" అని భారతప్రభుత్వ రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్ సింగ్, డెల్హీడూన్ సైనికోద్యోగి శిక్షణ విద్యాలయములో తర్ఫీదు ముగించినవారి నుద్దేశించి ఉపన్యసించుచూ యీ హెచ్చరిక చేసెను

కాశ్మీర్ విషయం ప్రస్తావించుచూ, "కాశ్మీర్‌లో మన త్యాగములు" వృథా కావని, కాశ్మీర్‌ను భారతదేశమునుండి, పృథివిలో యేశక్తి వేరుపర్చలేదనిసర్దార్ బలదేవ్ సింగ్ ఉద్ఘాటించెను.

"కాశ్మీర్ సమస్య విషయంలో భారత ప్రభుత్వ వైఖరి సుస్పష్టము చేయబడెను. మన నిష్కల్మష హృదయంతో, సైతికాదర్శము ననుసరించి, ఉత్తమ ఆదర్శములకు కట్టుబడి వ్యవహరించితిమి ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్ తీర్మానమును సగౌరవముగా పాటించితిమి. కాని పాకిస్థాన్ వాదమంతా అబద్ధములమీద, కూడుమీద నిర్మింపబడినది. పాకిస్థాన్‌తో మైత్రి సంబంధముల నెలకొల్పుకొనవలెనని భారతదేశము సర్వదా ప్రయత్నించినది. యికముందుగూడా ప్రయత్నించును. కాని పాకిస్థాన్ మైత్రికి మనము చేయు ఈ ప్రయత్నములు మన దౌర్బల్యచిహ్నములుగా పరిణమింపబడినవి. బలాత్కారమునకుగాని, బెదిరింపులకుగాని భారతదేశం లొంగదు. మాతృదేశ గౌరవమును కాపాడుటకు ప్రతిఒక్క భారతీయుడు తన సర్వస్వమును త్యాగముచేయుటకు సంసిద్ధముగ నున్నాడు.

భారతదేశము ఈ కష్టములన్నింటిని గడచి గట్టెక్కగలదని నా దృఢవిశ్వాసము అని రక్షణమంత్రి అనెను

కాశ్మీర్‌లో పోరాడుచున్న భారత సైన్యములను రక్షణమంత్రి అభినందించెను. సైనికోద్యోగుల శిక్షణకు భారతప్రభుత్వం సర్వ సౌకర్యములు చేకూర్చునని, సైనికోద్యోగులలో క్రమశిక్షణ అత్యావశ్యకమని బలదేవ్ సింగ్ అనెను

మొదట్లో బలదేవ్ సింగ్ సైనికాభివందనము స్వీకరించెను. ఈ సంవత్సరం తరిబీదు పూర్తిచేసిన సైనికోద్యోగులలో ఉత్తమశ్రేణి సంపాదించుకొన్న యిద్దరికి, పెండి, బంగారు పతకములను బలదేవ్ సింగ్ బహూకరించెను.

ద్రవ్యోల్బణ సమస్యా పరిష్కారానికి కాంగ్రెస్‌పార్టీప్రత్యేకసంఘసిఫార్సులు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: దేశంలో ఏర్పడిన ఆర్థికచలామణీ సమస్యపై కాంగ్రెస్‌పార్టీ నియమించిన ప్రత్యేకసంఘం లోగడ తీయగానే నివేదికనే స్వల్పమార్పులతో తిరిగి తయారుచేసినదే. కేంద్ర ప్రభుత్వానికి స్థిమితమైన ఆదాయములను సరిపుచ్చే బడ్జెటే వుండడం అవసరమనే అభిప్రాయాన్ని ఈ నివేదిక బలపరుస్తున్నది. అనవసర ప్రభుత్వాన్బ్బరిదిని తొలగించి అతి ఖచ్చితమైన పొదుపు విధానాన్ని అనుసరిస్తేనే ఇది సాధ్యపడగలదని కూడా కాంగ్రెస్‌పక్ష ఉపసంఘం సిఫార్సుచేస్తున్నది.

ఈ నివేదికలోని ఇతర సిఫార్సులు రాష్ట్రాలకు ఇచ్చేగ్రాంట్లను నిపుణుల సంఘంచేత పరిశీలింపజేయవలెను. సెప్టెంబరు నెలనుండి వాపసు యివ్వబడుతున్న దరఖాస్తులను సాధ్యమైనంతవరకు వాయిదా వేయవలెను. కేవలం ప్రత్యేక ఋణసేకరణద్వారానే పెట్టుబడి స్కీములను అమలుజరుపవలెను; ఈ విభాగం వీలు పడిన వ్యయమును తప్పనిసరిగా వాయిదా వేయవలెను. ప్రభుత్వములోనూ, పారిశ్రామిక వాణిజ్యసంస్థలలోనూ పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలలో ఒక నిర్ణీతమైన భాగాన్ని పది సంవత్సరాల గడువుగల "క్యాష్‌సర్టిఫికెట్ల"రూపంలోఇవ్వవలెను నెలకు ఐదువందల రూపాయల వేతనానికి ఎక్కువవున్న ఉద్యోగులకు లోనసులో సగభాగాన్నికూడా ఇదేవిధంగాఉండేపాలిటు చేయించవలెను. డివిడెండ్లలో పెట్టుబడిదారులకు క్యాష్ సర్టిఫికెట్ల రూపంలోనే ఇవ్వవలెను. వెండి బంగారు లోహాలలో స్పెక్యులేషన్ వ్యాపారాన్ని తక్షణమే అరికట్టితీరాలి ప్రజలకు ఉపయోగపడేవస్తుసామగ్రిని-సైకిళ్లు,టైర్లు,టైటర్లు, కుట్టుయంత్రాలు మొదలైనవాటిని-ఎక్కువగా దిగుమతి చేయాలి. మనకు ఉపయోగపడు అవసర సామగ్రి ఎగుమతి సాధ్యమైనంతవరకు తగ్గించుకోవలెనన్నది మరొకసిఫార్సు.

ప్రత్యేక ఆర్థిక వ్యవహారాల శాఖను స్థాపించుట అవసరమనికూడా ఈ నివేదిక సూచించినది ప్రభుత్వం నివేదికను పరిశీలించుచున్నది.

నేతాజీ అనుచరుని అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 11. నేతాజీ సుభాష్‌చంద్రబోసు స్థాపించిన ఆజాద్ హింద్ ప్రభుత్వము (సయాం) నకు ఇదివరలో సలహాదారుగా ఉన్న జేవబోధ దాసు నేడు కలకత్తాప్రత్యేక పోలీసులచేత అరెస్టుచేయబడినాడు అరెస్టుకు ముందు నేటి ఉదయం దాసు గృహమును పోలీసులు 2 గంటలసేపు సోదా చేసిరి.

హైదరాబాదు స్వాతంత్ర్యాన్ని ఆరబ్ లీగ్ గుర్తించదు

ప్రధానకార్యదర్శి అజ్ఞాంపాషాస్పష్టీకరణ

కైరో, సెప్టెంబరు 11. హైదరాబాద్ స్వాతంత్ర్యమును గుర్తించే పుద్దేశ్యము ఆరబ్ లీగ్‌కు యేమాత్రములేదని, ఆరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి అజ్ఞాంపాషా నేడు ప్రకటించెను.

హైదరాబాద్ స్వాతంత్ర్యమును గుర్తించనున్నదనుచూ వెలువడిన వదంతులు అసత్యములనిగూడా అజ్ఞాంపాషా స్పష్టీకరించెను.

ఈజిప్ట్ సహాయం మాట అసత్యం

కైరో, సెప్టెంబరు 11. ఈజిప్టు రాజు నిజాముకు సహాయముచేయ నిశ్చయించెనన్న వార్తలు నిరాధారమని ఈజిప్టులోని భారత రాయబారి డా॥ హుస్సేన్ నేడు రాయిటర్ విలేఖరితో అన్నాడు.

అరబ్ రాజధానులలో హైదరాబాదు ప్రభుత్వ ప్రతినిధులమని చెప్పుకునేవారు నిజాము కనుకూలంగా, ఇండియాకు వ్యతిరేకంగా బాహాటమైన ప్రచారము చేయుచున్నారనీ, వీరు స్వకపోలకల్పితములైన ప్రకటనలను ఆరబ్ రాజుల కంటగడుకున్నారనీ, వీటిని గూర్చి దర్యాప్తుచేసిన క్షణంలోఅవియెంతవరకు నిజములో తెలిసిపోతున్నదనీ డా॥ హుస్సేన్ వివరించెను.

నిజాం ఏజెంట్ల ప్రచారము, కాశ్మీరు విషయంలో పాకిస్థాన్ చేసే అసత్య ప్రచారమునకు సరిపోవుచున్నదనీ, హైదరాబాదులో నూటికి 85 వంతు ముస్లిమేతరులున్నారన్న సంగతిని నొక్కిపట్టి, అది ముస్లింరాజ్యమని చెప్పి, ఆరబ్‌రాజ్యాలను మత దృష్టితో సానుకూలపరచుకోవలెనని వీరు చూచుచున్నారనీకూడా సమ్యుడ్ హుస్సేన్ రాయిటర్ కిచ్చిన ఇంటర్వ్యూలో ఉగ్ఘాటించెను.

ఈజిప్టు ప్రధాని నొక్రాషీ పాషారు, పాకిస్థాన్ ఆర్థిక మంత్రి గులాం అహ్మద్ కూ జరుగులున్న సంప్రదింపులలో ఆరబ్ నాయకులు నిజాంపట్ల సానుభూతి చెల్లడించి, ఐక్యరాజ్య సమితిలో హైదరాబాదు ప్రసక్తి వచ్చినప్పుడు నిజాం పక్షం వహించుటకు సంసిద్ధతను తెలిపినారని హైదరాబాదు రేడియో ప్రకటించినది.

హైదరాబాదుకు సైనికంగా, ఆర్థికంగా సహాయము చేయుటకు ముస్లింరాజ్యాలు అన్నీ వాగ్దానంచేసినవన్న మాటను యిక్కడ ఎవరూ లెక్కించడంలేదు. పాలస్తీనా సమస్యయే ఆరబ్ రాజ్యాలకు పెద్ద గండంగా వున్నందున నిజాముకు సహాయంచేయుటం అసంభవమని యిక్కడ భావించబడుచున్నది

న్యూస్ ప్రింట్ వినియోగ విస్తరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 న్యూస్ ప్రింట్ కాగితాన్ని ఒక్క వార్తా పత్రికలే గాక, ఇతర పనులకు కూడా ఉపయోగించు కొనుటకు వీలుగా భారత ప్రభుత్వము నిర్ణయించినది. మామూలు తెల్ల కాగితమును, న్యూస్ ప్రింటుకు వ్యాపారస్తులు లైసెన్సులు పొంది ధారాళముగ దిగుమతి చేసుకొను పద్ధతి అమలుజరగనున్నది. (స్వ. వి.)

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, సెప్టెంబరు 11 కృష్ణానది నీటిమట్టం నేడు ఆనకట్టపై 702 అడుగులున్నది.

చైనాలో జాతీయసేనల విజృంభణ

పాంఘే, సెప్టెంబరు 11. పశ్చిమోత్తర హోనన్‌లోని లాయంగ్‌పై ప్రభుత్వసేనలు అతిక్రమించదాడిచేయవచ్చునని ప్రభుత్వానుకూలురనుండి యిచ్చటికి చేరినవార్తలవల్ల తెలియుచున్నది. కమ్యూనిస్టులు ఉత్తర చైనాలో చాంకేషేక్‌కు ప్రతికూలమగు ఒక ప్రభుత్వము నేర్పరిచి, జానికి లాయంగుకు రాజధానిగా చేయదలచుచుండెనని తెలియవచ్చెను. ప్రభుత్వ సైనిక కదలికలు నేనే యిటీవల తిరిగిపట్టుకున్న పాంఖీన్, లాంఛీలపై పట్టును దృఢపరచుకొన్న మీదట యిప్పుడు అత్యంత ప్రధానమైన లుంగ్రీపై లేవ నగరమునైపు తోసుకొనిపోవుచున్నారు.

మంచూరియాలో ప్రభుత్వసేనల నూతన సంచాలనము ప్రారంభమైనదని, మాంచూరియా స్థితిగతులు త్వరలో స్పష్టమగునని వాన్‌కింగ్ నందలి జాతీయరక్షణశాఖవారు చెప్పిరి. ముక్డెనునందలి ప్రభుత్వసేనకు సహాయంగా మంచూరియానుండి 10 వేల మంది సైనికులను విమానములలో పంపిరని ప్రతికలు ప్రచురించెను. ఇతర స్థలములకును ముక్డెనకును సంబంధములేకుండా కమ్యూనిస్టులు చేసియుండిరి.

ఫ్రాన్సులో క్రొత్తమంత్రివర్గం

ప్రధానే ఖజానామంత్రి

ప్యారిసు, సెప్టెంబరు 11. ఫ్రాన్సు దేశము జర్మనుల ఆక్రమణలో నుండి విమోచన పొందినతర్వాత ఫ్రాన్సులో ఏర్పడిన పంద్రెండవ మంత్రివర్గ మిది గత ఏడు వారములలోను ఇది నాల్గవ మంత్రివర్గము ఇప్పు డేర్పడిన క్రొత్త మంత్రివర్గమునకు ప్రధానమంత్రిగా నున్న హెన్రీ క్యూయిలీ గారే ఖజానా శాఖామంత్రిగా నుందురు.

ఉపప్రధాని యగు ఆండ్రీ మెరీగారు న్యాయశాఖా మంత్రిగా నుందురు విదేశాంగమంత్రిగా రాబర్టు షూమను వ్యవహరించును.

పాల్ రమాడీరు కూడా యీ క్రొత్త మంత్రి వర్గములో చేరియున్నాడు.

పైదెప్పిన షూమన్, ఆండ్రీ మేరీ, పాల్‌రమాడీల్ వీరు మర్గ్గనను ఇదివరకు ఏర్పడిన మంత్రివర్గములకు ప్రధాన మంత్రులుగా నుండినవారే

ముఖ్యమైన కార్మిక వ్యవహారశాఖకు సోషలిస్టు పార్టీయకుడగు జేనియలు మేయరు నియమింపబడెను. స్వదేశాంగ వ్యవహారశాఖకు కూడా సోషలిస్టు పార్టీకుడగు జ్యూలిన్‌పోక్ నియమింపబడెను. సైనికశాఖా మంత్రిగా కూడా సోషలిస్టు నాయకుడే నియమింపబడెను. వర్తక వ్యాపారశాఖకు నియమింపబడిన మంత్రి రాబర్టు లాకోస్టున్న, రైల్వేలు గ్రైండా రహదారి శాఖకు నియమింపబడిన క్రిస్టియన్ పినూ గారున్నూ కూడా సోషలిస్టు నాయకులే సోషలిస్టులకు యీ మంత్రి వర్గములో ప్రధానమైన వ్యవహారశాఖలు యివ్వబడెను. ప్రధాన మంత్రి యగుహెన్రీ క్యూమిల్లీ మాత్రము రాడికలు పార్టీకి చెందినవాడు

ఈక్రొత్తమంత్రి వర్గపు మొదటి సమావేశము నేడు మధ్యాహ్నము జరుగును.

కార్మికులకు యివ్వతగిన వేతనములకు ఒక గరిష్ఠ ప్రమాణము స్థాపించి ప్రభుత్వము చే యిదివరకే నిర్ణయింపబడెను. కాని యీ గరిష్ఠ ప్రమాణమునకంటె అధికమగు కమ్యూనిస్టేతర కార్మిక సంఘములసమితి యొక్క కార్యవర్గము తమ కోరికను తెలియజేసినది. ఈ కమ్యూనిస్టేతర కార్మికసమితియందు 20 లక్షలమంది కార్మికులు సభ్యులైయున్నారు. కార్మిక వేతనముల కేట్లను మార్పుచేయవలెనే ఆందోళన దేశములో బయలుదేరినది. ఈ ఉద్యమము క్రొత్త మంత్రివర్గమునకు మొదటినుండియు ఉపద్రవకరముగానే యున్నది.

రిపబ్లికన్ సేనాపతికి డచ్చివారి అంత్యసందేశము

బటేవియా, సెప్టెంబరు 11: డచ్చివారిచే ఆక్రమింపబడియున్న తూర్పు జావాలో 48 గంటలలోపుగా యుద్ధమును విరమింపవలసినదిగా తూర్పు జావాయందలి డచ్ సేనాపతి మేజర్ జనరల్ ఎస్ జే రిపబ్లికన్ సేనాపతికి అంత్యసందేశ మొసంగిన విషయమును సెప్టెంబరు 9 వ సైనిక ప్రచారశాఖవారు నేడు గ్రహపరిచిరి. రిపబ్లికన్ అధికారులు ఈ ఉత్తరువు కిరుసావహింపనిపొడల యుద్ధమును అంతము చేయుటకు అవసరమైన చర్యలన్నిటిని తీసికొనవలసినదని యొసంగవలెనని జనరల్ జే సర్వోపాధిని కోరునని ఐక్యరాజ్యసమితి కమీషనుకు అందజేసిన ఈ శ్రీముఖము తెలిపెను.

జిన్నా జీవితం

మహమ్మదాలీ జిన్నా కరాచీనగరంలో 1876 వ సంవత్సరంలో ఒక ధనిక ఖోజా కుటుంబమందు జన్మించెను. జిన్నాతండ్రి తన పూర్వీకులవలెనే వాణిజ్యవ్యాపారాలను వృత్తిగా పెట్టుకొని, తన కష్టి సౌకర్యములద్వారా అపారంగా ధనం ఆర్జించెను. మహమ్మదాలీ జిన్నా, దీక్షా పెటిట్ అనే పార్సీ బాలోపెట్ యొక్క ఏకైక కుమార్తె అయిన విస్రతత్ బాయి పెటిట్‌ను వివాహమాడెను.

జిన్నా ప్రాథమిక విద్యార్థిదశ కరాచీలో గడచెను; స్కూల్టు ఫైనలు పూర్తికాగానే, 16 వ ఏట ఆయన తలిదండ్రులు 'లా' చదువుటకు ఇంగ్లండుపంపిరి. ఇంగ్లండులో దాదాభాయ్ నౌరోజీతో పరిచయం ఏర్పడి, అక్కడ ఆయన జాతీయోద్యమ కార్యదర్శిగా కూడా, జిన్నా కొంతకాలం పనిచేసెను; జిన్నా న్యాయశాస్త్ర పరీక్షకు చదువుతూనే తీరికఉన్న సమయములలో, కార్యదర్శి పనులు చేసి పెడుతూ ఉండేవాడు. 1930 వ సంవత్సరంవరకూ జిన్నా ప్రదర్శించిన గాఢదేశభక్తికి జాతీయతత్వము నకూ బీజాలాపనం, నౌరోజీకి సుశ్రూషచేసిన కాలంలోనే జరిగింది. జిన్నా 1896 వ సంవత్సరంలో న్యాయవాదవృత్తిలోకి దిగి, మూడేళ్ళలోనే తనవృత్తిలో సిద్ధహస్తుడు అనిపించుకున్నాడు. 1897 లో బొంబాయిలో ప్రాక్టిసుపెట్టి అప్పటి నుంచీ అక్కడనే ఆయన స్థిరపడిపోయినాడు. జిన్నా బొంబాయి ప్రెసిడెన్సీ అసోసియేషన్‌లో సభ్యుడుగాచేరి, మింటో మార్లే సంస్కరణల సందర్భంలో ఆ అసోసియేషన్ వారు, ముస్లింలకు ప్రత్యేకనియోజక వర్గములు ఇవ్వరాదని వాదించుచూ లార్డ్ మింటోకు సమర్పించిన యాచనాపత్రంలో ఇతరులతోపాటు తానుకూడా సంతకం చేసెను. 1906 లో దాదాభాయ్ నౌరోజీ అధ్యక్షతను కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభకు జిన్నా హాజరైనాడు. తిరిగి 1911 లో కరాచీలో జరిగిన మహాసభకు కూడా ఆయన వచ్చెను; ఈసమావేశంలో విలియమ్ వెడ్డర్‌బర్న్, హిందూ ముస్లిం ఐక్యత సాధించుటకు తీవ్రకృషి చేసెను. జిన్నా కరాచీ కాంగ్రెస్ లో కూడా ముస్లిం లందరసన కూరోళ్ళకుండా, హిందూ-ముస్లిం ఆనుసంధాతగా వ్యవహరించెను. దరిమిలాను, ఒక కార్యాయం, ఇండియాశాసనములను సంస్కరించవలసిందని బ్రిటిషుప్రభుత్వమునకు అర్జీపెట్టుకొనుటకు ఇండియా నుంచి జరిగిన కాంగ్రెసు రాయబారవర్గములో జిన్నా కూడా సభ్యత్వమును వహించెను.

1918వ సంవత్సరాంతంలోగా, ఆయన ముస్లిలీగులో, చివరకు సాధారణ సభ్యుడుగా కూడా, చేరలేదు. ముస్లిలీగులో సభ్యుడుగా చేరినది లగాయతూ, హిందూ ముస్లిం సామరస్యమును సాధించుటకై ఆయన దివారాత్రములు అవిరామంగా కృషిచేసెను. చివరకు 1918 లో ముస్లిం లీగుకూ భారతజాతీయ కాంగ్రెసుకూ మధ్య, ఆయన ఒక సౌహార్ద ఒప్పందమేకూడా కుదర్చగలిగెను.

జిన్నా 1916 లో అ. భా. ముస్లిం లీగుకు ప్రథమపర్యాయం అధ్యక్షుడుగా ఎన్నుకోబడెను. 1920 లో జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో, ఆయన తిరిగి అధ్యక్షుడెమునకు వరించబడెను. 1934 వ సంవత్సరం తుదివారినుంచి ఆయనే ఏకేటా లీగుకు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడుతూ వచ్చెను.

1917 నుంచి ఆయన హోం రూలు ఉద్యమమునకు ప్రముఖ ప్రచారకుడుగా ఉంటూవచ్చాడు. హోంరూలు లీగు బొంబాయి శాఖకు ఆయన అధ్యక్షుడుగా ఎన్నుకోబడెను.

1920-29 వ సంవత్సరము మధ్యకాలంలో జిన్నా ఖిలాఫత్ ఉద్యమంలోగాని సహాయ నిరాకరణోద్యమంలోగాని పాలుగొనలేదు అప్పటినుంచీ ఆయన కాంగ్రెసుతో సంబంధములు తెగ తెంపులు చేసుకొని పూర్తిగా వేరైపోయినాడు.

ఇది జిన్నా జీవితంలో నూతనాధ్యాయానికి నాంది ప్రస్తావన.

లండన్‌లో జరిగిన మొదటి రౌండు టేబుల్ సమావేశమునకూ రెండవ రౌండు టేబుల్ సమావేశమునకూ జిన్నా హాజరైనాడు కాని 1928 సంవత్సరం తిరువాతి రౌండుటేబుల్ సమావేశములలో పాల్గొన్న జిన్నాకు అంతకు మునుపు జిన్నా కూ ఎక్కడా పొలికలేదు కేంద్రంలో ఫెడరల్ ప్రభుత్వమును స్థాపించవలెనన్న పథకమును ప్రతిఘటించుచూ, ముస్లింలకు ప్రత్యేక హక్కులను కల్పించవలెనని కోరుచూ, జిన్నా తన సుప్రసిద్ధ చతుర్దశాంశ ప్రణాళిని ప్రతిపాదించి జాతీయవాదులను నిర్ఘాంతపరచినది ఈ రౌండ్ టేబుల్ సమావేశాల కాలంలోనే, 3 వ రౌండ్ టేబుల్ సమావేశమునకు జిన్నా హాజరుకాలేదు. భారతదేశము 12 ఏళ్ళ పాటు రక్తపాతంలోనూ ఛిన్నాభిన్నములలోనూ మునిగి తేలివేసిన దీర్ఘ అంధకారనిశి తూర్పు రౌండుటేబుల్ సమావేశంతోనే ప్రారంభమైనది. ఆనాటి నుంచీ హిందూముస్లిం వైమనస్యములను రెచ్చగొట్టుచూ జిన్నా భారతదేశమునకు స్వాతంత్ర్యం లభించకుండా అంతకంతకూ దూరమార్గంగా నెట్టివేయు సాగాడు. జిన్నా కేంద్రశాసనసభలో అనేక ఏళ్ళపాటు ముస్లింలీగుపార్టీకి నాయకుడుగా వ్యవహరించెను.

ముస్లిల ప్రజాసమర్థనపోడ లీగు గ్రూపుల్ల మును విస్తరింపజే

SINGER THE DEPENDABLE RADIO

సింగర్ రేడియోలు
43, చర్చిగేట్ స్ట్రీట్,
బాంబాయి. 1.

లివర్‌జన్ వల్ల

డి-లివర్

కావచ్చును

డి లివర్ అనగా పిత్త కోస దోష పరిహారము

SLT-6 T.E.L.

బళ్ళారిజిల్లా
సేత్ ప్రేంరాజ్ పృథ్వీరాజ్
బల్‌డువా సి. బి. బళ్ళారి.
మాన్యుఫాక్చరర్లు.
ది మాచ్ కార్పొరేషన్ ఆఫ్ మద్రాస్ శివకాశి. (యస్ ఐ.రైల్వే)

"ఆలస్యా దమృతం విషం"

నిజాంపై చర్య తీసుకొనవలసినదని నెహ్రూకు ముస్లింనాయకుని హెచ్చరిక

కలకత్తా, సెప్టెంబరు 11. "విజయవాడ నుండీ, పోలాపూరునుండి భారతసేనలు హైదరాబాదు, సికందరాబాదులపైకి తక్షణం నడవటమే ఇప్పుడు చేయదగిన వివేకవంతమైన కార్యము" అని ఏ. ఐ. సి. సి. లోనూ, అ. భా. ముస్లింలీగ్ కౌన్సిల్‌లోనూ మాజీసభ్యుడు ప్రొ॥ అబ్దుర్ రహీం నేడు పండిట్ నెహ్రూకు ఒక లేఖను వ్రాస్తూ పత్రికలలో ప్రకటించెను.

"ఏ మాత్రం ఆలస్యం జరిగినా, భారత ముస్లిములకూ, హైదరాబాగు హిందువులకూ, భారత సామంతరాష్ట్రపరులైన ముస్లిములకూ అది ఘోరతరమైన వినాశముగా పరిణమింపగలదు. భారత గవర్నర్ జనరల్‌కు నిజాము పంపిన అంతిమ సమాధానము తర్వాత, ఏ విధమైన సంప్రదింపులూ జరుగరాదు. జరిగితే హైదరాబాదులో నూటికి 87 వంతులున్న హిందూ ప్రజానీకము మరింత దారుణహింసాకాండకు గురి అయి పోగలదు. సంస్థాన శాంతిరక్షణకు తన సైన్యము చాలునని నిజాం ప్రకటించుట కేవలము హాస్యాస్పదముగా మన్నది. శాంతిరక్షణ రజాకార్లద్వారా ఏ విధముగా జరుపుచున్నదో తెలియుచు నే యున్నది." అని ప్రొ॥ రహీం తన లేఖలో ఉదహరించెను.

నిజాంకు వివేకోదయము కానందుకు రాంపూరు నవాబ్ సంతాపము

రాంపూరు, సెప్టెంబరు 11. 'హైద్రాబాదుగతి విషయమై విధి లిఖితము స్పష్టముగా నున్నది. కండ్లుగల వారందరు దానిని చూడవచ్చును ఇప్పటికలేనే ముందు గూడ నిజాము చేసబడైన నైఖరిని, కేటాయించు నైఖరిని అవలంబించే యెడల నిజాముకు అతని సంస్థానమునకు దుర్గతిపట్టక తప్పదు. వివేకముగా ప్రవర్తించి నిజాము తన్నుతన సంస్థానమును రక్షించుకొన శీఘ్రముగా లేకపోవుట అత్యంత శోచనీయము' అని రాంపూరు నవాబు పత్రికా విలేఖరితో ప్రసంగించు చెప్పెను.

నిజాము భారత యూనియనులో చేరి, ఆంగ్లేయుల కెట్టి విశ్వాసపాత్రుడగు మిత్రుడుగా నుండెనో భారత యూనియనుకు గూడ అట్టి విశ్వాసపాత్రుడగు మిత్రుడుగా నుండవలెనని 1987 సం॥ మే లో ఆనగా తాను భారత యూనియనులో చేరుటకు పూర్వమే నిజాముకు సందేశమంపియుండెనని నవాబు చెప్పుచు ఆ సలహాను నిజాము పాటించలేదనెను. మొదట భారత యూనియనులో చేరు భాగ్యము తనకు పట్టెననెను. భారత ప్రభుత్వము ఉదారమగు సూచనలు గావించినను హైదరాబాదు పాలకుల నైఖరి మారకపోవుటవల్ల సంస్థానములో స్థితిగతులు దుర్భరముగా నుండెనని, స్థితిగతులు జానాటకి అధ్వాన్నమగుచుండెనని ఆయన చెప్పెను నిజాం క్షేమమును వాంఛించువారి ఆశలన్నియు భగ్నమయ్యెనని ఆయన చెప్పెను. 'నిజాము పునర్వివారణ గావించి, వెంటనే తన క్షేమమునకును, తన సంస్థాన క్షేమమునకును గాను భారత యూనియనులో చేరి రానున్న విపత్తునుండి తన్ను, తన సంస్థానమును రక్షించుకొనునని ఆశించుచున్నాను. నిజాము వెంటనే భారత గవర్నరు జనరలు, భారత ప్రధాని, ఉపప్రధానులతో సంప్రదించి, వారి సలహాను శిరసావహించునని ఆశించుచున్నాను' అని రాంపూరు నవాబు చెప్పెను. అ. ప్రె.

సీతంపేట గ్రామంపై రజాకార్ల దాడి

విజయవాడ, సెప్టెంబరు 10 పశ్చిమ గోదావరిజిల్లాలోని సీతంపేట గ్రామంపై రజాకార్లు దాడిజరిపి ఒక కోయెవానిని కాల్చి చంపివారని యిక్కడి పోలీసు అధికారులకు గత రాత్రి వార్తలు వచ్చినవి. సెప్టెంబరు 8 వ తేదీ మధ్యాహ్నం దాదాపు 40 మంది సాయుధ రజాకార్లు పై గ్రామంపై దాడిచేసి ఒక కోయవానిని కాల్చి చంపినట్లు తెలియుచున్నది. రజాకార్ల దాడినిగురించిన వార్తలు రాగానే ప్రత్యేక సాయుధ పోలీసుదళము ఆ గ్రామానికి వెళ్లి రజాకార్లను మూడుమైళ్లు వెనుకకు తరిమివేసిరి. ఈసంఘర్షంలో రజాకార్లలోకొంత ప్రాణ నష్టంజరిగినట్లు తెలియుచున్నది. మన పోలీసులు రజాకార్లపై కాల్పులు జరిపినప్పుడు ఒక రజాకార్ మరణించెను. మనవైపున నష్టమేమీలేదు.

పండిట్ వినాయకరావు అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 11. సంస్థానంలో అశాంతిలేదన్న మాట అబద్ధమని నిజాం ప్రభుత్వ ప్రకటనను నిన్న ఖండించిన క్లీడర్ల సంఘాధ్యక్షుడు పండిట్ వినాయకరావు నేడు హైదరాబాదు రక్షణచట్టంక్రింద అరెస్టు చేయబడినాడు.

హకీంపేట విమానాశ్రయంపై హక్కు

విజయవాడ, సెప్టెంబరు 10 హకీంపేట విమానాశ్రయంపై తమకు హక్కు గలదని నిరూపించుటకుగాను నిజాం ప్రభుత్వం చేసిన ప్రయత్నము లన్నిటినీ ఇండియా ప్రభుత్వం విఫలం చేసిందని విశ్వసనీయంగా తెలియుచున్నది. గతమే నెలలో నిజాం ప్రభుత్వం ఇండియా ప్రభుత్వ అనుమతి పొందకుండా విమానాశ్రయంలోని కొన్నిచోట్ల మరమ్మతు పనులను చేయ సంకల్పించెను. నిజాం ఎత్తు తెలిసి, ఇండియా ప్రభుత్వం తన ఖర్చుతో ఆ మరమ్మతు పనులను చేయించెను. నిజాం ప్రభుత్వ హోం శాఖ మంత్రి హైదరాబాద్ ప్రభుత్వం కొరకు విమానాశ్రయంలోని రెండు గదులను ఖాళీ చేయవలసిందని విమానాశ్రయ అధికారిని యిటీవల కోరెను. ఈ విషయమును ఆ అధికారి ఇండియా ప్రభుత్వ సంస్థానశాఖ కార్యదర్శి వి. పి. మీనన్‌కు తెలియ జేసెను. దానిమీద వి. పి. మీనన్ అనుమతి నిరాకరించుచు యీ తంతి పంపెను. "గదులు ఏ పరిస్థితుల లోను ఖాళీ చెయ్యబడవు దౌర్జన్యంగా ఆక్రమించుకొన ప్రయత్నించిన యెడల అనేక విషమ ఫలితము లుద్భవించగలవు."

కార్మికులకు సోషలిస్టు నాయకుని విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెం 11. హైదరాబాద్‌పై భారత ప్రభుత్వం, సైనికచర్య గైకొనుట త్వరలోనే తప్పదని చెప్పుచూ, కార్మికులు తమ పనులలో ఉండి ఉత్తమ దేశాభిమానమును ప్రదర్శించవలెనని, బొంబాయి సోషలిస్టు నాయకుడు అశోక్ మేడొక విజ్ఞప్తిచేసెను. రవాణాలలో నూతదికర పరిశ్రమలలోనూ నిరాటంకముగా పనిసాగగలదని, మనము వాగ్దానము చేయుదము" అని మెహతా అనెను.

యజమానులుకూడా, అసాధారణ పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించి, కార్మికుల విశ్వాసులను ఆలించి, ఉత్పత్తికి కార్మికులు తమ చేతనైనంతా చేయుటకు, ఉదారస్వభావము ప్రదర్శించవలెనని మెహతా విజ్ఞప్తిచేసెను.

హైదరాబాద్‌పై జఫ్రుల్లా ప్రకటన

జమయత్ ఉల్-ఉలేమా కార్యదర్శి ఖండన

బొంబాయి, సెప్టెంబరు 11. సెప్టెంబరు 8 తేదీ కరాచిలో జరిగిన పత్రికావిలేఖరుల సమావేశములో జఫ్రుల్లా ప్రకటన బొంబాయి రాష్ట్ర జమయత్ ఉల్-ఉలేమా ప్రధాన కార్యదర్శి హకీమ్ అజామి ఖండించుచూ ఒక ప్రకటన వచ్చెను. భారత ముస్లింల ప్రస్తుతి ఎత్తుకొనుట తగదని యిప్పటికైనా పాకిస్తాన్ రాజకీయ వేత్తలు గ్రహించవలెనని భారత ముస్లింలు, కష్టములలోనూ సుఖములలోనూ తమ దేశమునకు అండగా ఉండెదరని, మాతృభూమియైన భారతదేశమును రక్షించుకొనుటకు, భారత ముస్లింలు తమ తుదిరక్తపు బిందువును గూడా చిందించి పోరాడెదరని, హకీం అజామి అనెను.

రాయపూరు ముస్లింలీగ్ సభ్యుల రాజీనామా

నాగపూరు, సెప్టెంబరు 10 రాయపూరు ముస్లింలీగ్ సభ్యులు 86 మంది లీగ్‌కు రాజీనామానిచ్చి కాంగ్రెసులో చేరినట్లు, వీరిలో రాష్ట్ర శాసనసభ సభ్యుడు అహ్మద్ రజ్వీకూడ ఉన్నట్లు నాగపూరు హిందీ పత్రిక నవభారత్ నేడు ప్రకటించెను. బొంబాయినుండి జబ్బల్పూరుకు పోతూండగా నాగపూర్ విమానాశ్రయంలో నిర్బంధింపబడిన ముస్గరు ముస్లిం వర్తకులు నేడు వదలివేయబడిరి.

హైదరాబాదులోని జెక్ జాతీయులు

బొంబాయి, సెప్టెంబరు 11: హైదరాబాదు సంస్థానంలోని జెకోస్లావాక్ జాతీయులను త్వరలో ఖాళీ చేయించిగాని, లేక సురక్షితపు చేశాలకు మార్చిగాని వారికి భద్రత నివ్వవలసినదని బొంబాయిలోని జెక్ కౌన్సిల్-జనరల్ నిజాం నవాబుకు ఒక విజ్ఞప్తి చేసెను.

సంస్థానంలోని జెక్కులలో చాల మంది వివిధ పరిశ్రమలలో ఇంజనీర్లుగా, టెక్నికల్ నిపుణులుగా పని చేయుచున్నారు.

నిజాం-మదరాసు సరిహద్దు

విజయవాడ, సెప్టెంబరు 11. సికింద్రాబాద్‌లో యూనియన్ సేనల ప్రవేశమును సంగమం చేయవలసినదిగా భారత ప్రభుత్వం పంపిన కట్టకడపటి హితవును గూడా నైజాం త్రోసి పుచ్చినట్లు తెలియుటతో, 800 మైళ్ల పొడుగున నిజాం మద్రాసు సరిహద్దు అంతటా రక్షణచర్యలు మరింత బిగుతరం చేయబడినవి. ఒక్క సీతంపేట గ్రామంపై రజాకార్ల దాడి ప్రయత్నము తప్ప, యీ 800 పొడుగు సరిహద్దునా యింతవరకు పరిస్థితి ప్రశాంతముగనే ఉన్నది.

యు. పి. శాంతిభద్రత మంత్రివర్గ అవసరచర్చ

లక్నో, సెప్టెంబరు 10 సికింద్రాబాద్‌లో భారతసేనల పునః ప్రవేశం ఏ క్షణమైనా జరగవచ్చుకాబట్టి, అందువల్ల ఏర్పడిన వివిధ అవసర పరిస్థితులను గురించి చర్చించడానికి యు. పి. మంత్రివర్గం నేడు మూడుగంటలసేపు సమావేశమైనది. రాష్ట్రములో శ్రద్ధవహించవలసిన భద్రతా చర్యలను మంత్రులు చర్చించారు. ప్రధాని గోవిందవల్లభపంత్ గారు అధ్యక్షత వహించారు. రాష్ట్ర సాయుధపోలీసుదళ, ప్రాంతీయ రక్షకదళ, నిర్మాణపు బిల్లులను పరిశీలించారు.

బొంబాయి సరిహద్దుల్లో తీవ్ర బందోబస్తు

బొంబాయి, సెప్టెంబరు 11: హైదరాబాద్ సంస్థానమును ఆనుకొనియున్న అన్ని జిల్లాలలోనూ అన్ని నగరములలో పట్టణములలో, బొంబాయి ప్రభుత్వం తీవ్రమైన బందోబస్తు చర్యలుతీసుకొన్నది. 600 మైళ్ల సరిహద్దుపొడుగునా స్పెషల్ పోలీసుస్థావరములేర్పాటుచేయబడెను. రజాకార్ల దాడుల తిరుగబాటుకే యీ పోలీసు స్థావరములేర్పాటైనవి. అవసరమైనచోట, పోలీసులకుతోడుగా మిలిటరీని యే క్షణానైనాసరే పంపుటకుగూడా యేర్పాటు చేయబడెను.

బొంబాయి, అహమ్మదాబాద్ పూనా షోలాపూర్ వంటి నగరములలో, రవాణా సర్లయిమార్గములను, విద్రోహులనుండి కాపాడుటకు అవసరమైన చర్యలు గైకొనబడెను. దొంగ ఆయుధములను, ప్రచార సామగ్రిని వశపర్చుకొనుటకు, కడచిన రెండు వారములుగా పోలీసులు అనేక యిండ్లనుగాలించిరి. పంచమాంగ దళ చర్యలు సాగించునున్నారని అనుమానముతో అనేకమంది నిర్బంధింపబడిరి.

రాష్ట్రములో పెద్దపెద్ద నగరములలో, ఆయుధములు మందుగుండుసామగ్రి విక్రయించు షాపులన్నీ, బందుచేయబడినవి. జిల్లా, తాలూకా పోలీసుదళముల పరిమాణం హెచ్చింపబడినది. క్షణకాల ఉత్కర్షతో, సంక్షోభ స్థలములకు సాగిపోయే నిమిత్తం, ప్రత్యేకసాయుధ పోలీసుదళములు సన్నద్ధముగా ఉంచబడినవి. శాంతి విచ్ఛిన్నముగాకూడానిరాకరించుటకు అతి కఠినమైనచర్యలు తీసుకొనవలసినదిగా, జిల్లా అధికారులకు ఉత్తర్వులు వెళ్లినవి. హైదరాబాద్ సరిహద్దు నానుకొని ఉన్న దక్కన్ సంస్థానముల (యిని అన్నీ యిటీవల బొంబాయి రాష్ట్రములో లీనమై పోయినవి)లో గూడా యిటువంటి రక్షణ చర్యలు గైకొనబడెను.

ప్రధాని బి. జి. ఖేర్, హోం మంత్రి మొరార్జీదేశాయిగారలు యిటీవల సరిహద్దు జిల్లాలపనెళ్లి, రాష్ట్రశాంతి రక్షణకై జరిగిన యేర్పాట్లను న్యాయముగా పరిశీలించి వచ్చిరి.

బొంబాయిలో ఆయుధ దుకాణములకు సీళ్లు

బొంబాయి, సెప్టెంబరు 10: బొంబాయినగరములో ఆయుధములు మందుగుండు అమ్ముటకు లైసెన్సులకల 7 బోరా ముస్లిముల దుకాణములను బొంబాయి పోలీసులు సీలువేసి, వానిపద్ద కాపలా పెట్టిరి. ఈ చర్య భద్రతకై, బొంబాయి ప్రజారక్షణ చర్యల చట్టముక్రింద గైకొనబడినది. ఈ దుకాణములు ముస్లిము ప్రాంతములో నున్నవి. శాంతిప్రాంతములోనున్న రెండు మూడు ఆయుధ దుకాణములను పోలీసువారు సీలుచేయలేదు. (అ. ప్రె.)

సంస్థానంలో ఉండిపోవుటకే నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 11: హైదరాబాదు సైన్యంలో పనిచేయుచున్న దాదాపు డజనుమంది బ్రిటిషు సైనికాధికారులు తమ స్వంత బాధ్యతపై సంస్థానంలోనే ఉండిపోవుటకు నిశ్చయించుకొన్నారు. ఇండియాతో యుద్ధమే తటస్థించినచో, వారిని సివిల్ ఉద్యోగములకు మార్చెదమని నిజాం ప్రభుత్వంహామీ ఇచ్చినదట.

ఇండియా, హైదరాబాదుల మధ్య యుద్ధం తటస్థించి, వీరు అందులో నిజాం తరపున పాల్గొన్నట్లయితే, అది రాజద్రోహ చర్యగా, పరిగణించివారిని బర్తరఫ్ చేయగలమని న్యూఢిల్లీలోని బ్రిటిషు హైకమీషనర్ ఇటీవల వీరిని హెచ్చరించినాడు. ఈ హెచ్చరికను పురస్కరించుకుని నిజాం వారికిపై హామీ నిచ్చెనట.

హైదరాబాదులో ఉండి పోదలచుకున్న బ్రిటిషు కుటుంబాలకు వీరు రక్షకులుగా నియోగింపబడుగల్గరట. సంస్థానముఖ్య సైనికాధిపతి కల్నల్ సేవియన్, పదవీ విరమణ చేయబోతూ, ముందు కొంత కాలం సెలవు తీసుకోబోతున్నాడని నేడు వార్తవచ్చినది.

హైదరాబాదు బ్యాంకికి 30 వేల రూ. అక్రమ బట్వాడా

నాగపూరు, సెప్టెంబర్ 10: నాగపూరు బ్యాంకి ఒకటి హైదరాబాదులోనిమరొక బ్యాంకికి 30 వేల రూ. రొక్కము అక్రమ బట్వాడాచేసినదని తెలిసినమీదట, సి. ఐ. డి, శాఖవారు ఈ కేసును దర్యాప్తు చేయుచున్నారు.

నాగపూరు బ్యాంకి మేనేజరు శాసనవిధముగా రొక్కమిచ్చిన పిమ్మట ఆగస్టులో ఎప్పుడో బొంబాయిలో రిజర్వు బ్యాంకివారికి సంగతి తెలియజేసెనని తెలియుచున్నది.

బర్లిను ప్రతిష్టంభన

మాస్కోలో తిరిగి సంభాషణలు

లండన్, సెప్టెంబర్ 11 అమెరికా ఇంగ్లండు ఫ్రాన్సులప్రతినిధులు ఇంకను రష్యా ప్రభుత్వంతో బర్లినునగర దిగ్బంధనవిషయమై సంప్రతింపులు మాస్కో నగరమందు జరుపుచునే యున్నారు. తిరిగి రేపు సోమవారమునాడు పైకెత్తిన శిరాజ్యాల ప్రతినిధులను క్రెమ్లిను మందిరమునకు పిల్చి రష్యను విదేశాంగ కార్యాలయాధికారులతో మాట్లాడెదరు. నేడు శనివారం, రాత్రిగాని రేపు సోమవారము గాని సంభాషణలు జరిగితే జరుగవచ్చునని కూడా మాస్కోలోని పశ్చిమరాజ్యాల ప్రతినిధులు అనుచున్నారు.

రష్యను ప్రాంతమునుండి బ్రిటిషుప్రాంతమునకు టపా నడచుచునేయున్నది. మెయిలుబండ్లు అగిపోవుట ఎన్నడూ లేదు. బర్లిన్‌నగర దిగ్బంధనము ప్రారంభమైనప్పటినుండియు టపా మాత్రము యథాపూర్వముగా పోవుచునేయున్నది.

బర్లిన్‌లోని రష్యను భాగమందు ప్రజలు "శాంతి ప్రజాప్రభుత్వం" కావాలి అనే ప్రచారంచేస్తూ ప్రజలు ప్రదర్శనం చేసెదరు. బర్లిన్‌నగర ప్రజలందరును ఈ ప్రచారోద్యమమును హర్షించి దానికి తోడ్పడవలెనని బర్లినులోని ప్రజలకందరకును విజ్ఞాపన చేయబడెను.

గత గురువారమునాడు బర్లినులో జరిగిన అల్లరుల సందర్భములో రష్యను పౌరులమీద దౌర్జన్యములు చేసినవారును జర్మను పోలీసులమీద దౌర్జన్యములు చేసినవారును అగు నేరస్థులు సోమవారంనాడు రష్యను సైనికాధికారుల న్యాయసభలో విచారణ చేయబడుదురు. ముద్దాయిలు తమ నేరములను ఇదివరకే ఒప్పుకొనియున్నారు.

జర్మనీలోని బ్రిటిషు ప్రాంతమునుండి రష్యనుప్రాంతమునకు టపాసర్వీసు రైళ్లమీద జరుగుచుండుటకు ఉభయులు ఒడంబడిక చేసికొనిరని హానోవరు నగరమందున్న బ్రిటిషు మిలిటరీఆక్రమకారులు నేడు తెలియజేసిరి. ఉత్తరములు, బంగీలు మాత్రము రవాణాయగునుగాని సరకులరవాణా మాత్రము జరుగుటకు వీలులేదని ఒడంబడికలో నిర్ణయింపబడెను. మొదటి మెయిలు బండి బర్లినునుండి పశ్చిమ ప్రాంతమునకు బయలుదేరి నిన్న హానోవరుకు చేరినది. తిరిగి హానోవరునుండి రేపు మెయిలుబండి బయలుదేరి బర్లినుకు పోవును. బర్లినునగర దిగ్బంధన మారంభమైన అవతరణము ఇదే మొదటిసారిగా రైలుబండి ఉభయప్రాంతములమధ్య నడచినది.

జాతి విద్వేషశాసనం: డా॥ మలాన్ ప్రకటన

కేప్‌టౌన్, సెప్టెంబరు 10: దక్షిణాఫ్రికా శాసనసభ ప్రస్తుత సమావేశంలో జాతి విద్వేష చట్టసవరణబిల్లు కార్యక్రమాన్ని సమాప్తం చేయడమే తన ప్రభుత్వ సంకల్పమని ప్రధాని డా॥ మలాన్ నేడు శాసనసభలో ప్రకటించాడు.

బెవిన్‌తో సయాం విదేశాంగ మంత్రి చర్చలు

లండన్, సెప్టెంబరు 10: మలయన్ విప్లవము నణచుటకు బ్రిటిష్‌వారు సయాం ప్రభుత్వంతో చేసుకున్న సహకార ఒడంబడికనుగూర్చి మాట్లాడుటకు సయాం విదేశాంగమంత్రి మేజరుజనరల్ ప్రిన్స్ దేవ్యాబోంగా నేడు బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్‌ను దర్శించెను.

ఒడంబడిక ప్రకారం సయాం, మలయా సరిహద్దులలో ఒక బ్రిటిష్ ప్రతినిధిని నియమించుటకు బ్రిటన్ నిశ్చయించినది.

ఒక ఉద్యమమునకు స్మారక చిహ్నము

"బ్రిటిషు సరుకులు బహిష్కరించండి" "విదేశీసరుకులు బహిష్కరించండి" "భారత దేశవస్తువులు కొనండి, భారతీయులై ఉండండి" "భారత పరిశ్రమలు ప్రోత్సహించండి" ఈ నినాదాలు 1930 ప్రాంతంలో ఆవేశపూరితమైన యుద్ధవురంతెలవలె ప్రజ్వరించి మిన్నుముట్టి జీవితంలో అన్ని వృత్తులలోనూ గాఢముగా హత్తుకొన్నవి. దేశభక్తులమంతీలను, పురుషులను ఎల్లరను ఒకే విధముగ పులకింపజేసినవి వారి హృదయములలో గాఢంగా నాటుకొని వారిని కార్యశూరులనుచేసినవి తత్ఫలితముగ మన స్వాతంత్ర్యపోరాటమున ఒక నూతన దృక్పథము, నూతన చైతన్యము, నూతన శకము దృగ్గోచర మయ్యెను

ఈ గొప్ప స్వదేశీ ఉద్యమ ప్రభావమునకు గురియైన దేశభక్తులగు వ్యాపార ప్రముఖులలోకి శేఠ్ వీరసీ మోంజీగారొకరు దేశీయ పొగాకు పరిశ్రమకు గల అవకాశము లాయనను ఆకర్షించగా ఆ మార్గమునుసరించి, అతడు 1930 లో గోల్డెన్ టొబాకోకంపెనినిస్థాపించెను.

GTC GOLDEN TOBACCO COMPANY

ఈ పరిశ్రమలో భారతదేశమందలి దేశీయ సంస్థ లన్నిటిలోను పెద్దది.

GT 144 Greens Advtg





భారతి

రజతోత్సవ సంచిక

'భారతి' కి రాబోవు డిసెంబరుతో 25 ఏండ్లు నిండనున్నవి. మాకును, మాతోబాటు ఇన్నాళ్లు దీనిని ఆదరించి అభిమానించిన ఆంధ్రమహాజనుల కందరకును ఇది పరమానందప్రదము.

ఈ 'వెండి పండుగ' సందర్భములో ఆ పండుగ జ్ఞాపకముగా 1949 జనవరి భారతిని రజతోత్సవ సంచికగా ప్రకటింపవలెనని నిశ్చయించినాము.

కాబట్టి, అన్ని సంప్రదాయాల, అన్నివిధాల రచయితలు, చిత్రకారులు అందరును మా యందు ఆదరముంచి తమ తమ విశిష్టరచనలను పంపి, ఈ సంచికను ఒక ఆదర్శసంచికగా తయారుచేయ మాకు సర్వవిధముల తోడ్పడవలెనని కోరుచున్నాము. త్వరలోనే ముద్రణ ప్రారంభింపవలసి యున్నది కావున అన్ని రచనలను మాకు ఈ నెలాఖరులోపల తప్పక చేరునట్లు చూడగోరెదము.

ఆంధ్రదేశములోని సుప్రసిద్ధమైన చారిత్రక, పౌరాణిక, ప్రకృతి సౌందర్యములను చాటు ఛాయాచిత్రములను పంప ఛాయాచిత్రకారులను ప్రత్యేకించి కోరుచున్నాము.

వ్యాపారస్థులను, ఏజెంట్లును గూడ ఈ రజతోత్సవ సంచిక విషయములో ముందుగానే జాగ్రత్తపడగోరెదము.

మేనేజరు, భారతి.

నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G T. Madras.